

సిఎం రేవంత్‌తో
ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

2లో

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 12 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 301 | పేజీలు : 12 | వెల : 5/-



## నరహంతకుడిని పట్టుకోండి

- పోలీస్ స్టేషన్ ముందు గ్రామస్తుల ధర్నా
- ఎమ్మెల్యే కాలే యాదయ్యను నిలదీసిన ప్రజలు
- ఎస్ఐ సస్పెన్షన్.. నిందితుడి ఆచూకీ కోసం 2లక్షల రివార్డు

**రంగారెడ్డి, నీలగిరివార్త :**
రంగారెడ్డి జిల్లాలో ఆరుగురిని హత్య చేసిన నిందితుడిని అప్పగించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఆందోళనకారులు అడ్డుకున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ స్థానికులు నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి షాబాద్ పీఎస్ వద్దకు చేరుకుని ఆందోళనకారులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కేసులో నిర్లక్ష్యంగా

మిగతా 2వ పేజీలో...

## బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ



## ప్రముఖ గాయని ఎస్.జానకి కన్నుమూత

**వయోభారంతో మైసూరులో మృతి**

**మైసూరు, నీలగిరివార్త డెస్క్:**
సుస్వరాల గొంతుక మూగబోయింది. తన గాన మాధుర్యంతో తెలుగు శ్రోతలను అలరించిన గంధర్వ గాయని పరలోకానికేగారు. ప్రముఖ గాయని ఎస్.జానకి కన్నుమూశారు. మైసూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 88 సంవత్సరాలు. వయోధిక సమస్యలతో ఆమె కన్నుమూసినట్లు మనవరాలు అప్సర విద్యుల ఇన్‌స్టా వేదికగా ప్రకటించారు. దక్షిణ భారత గానకోకిలగా పేరుగాంచిన ఆమె అన్ని భాషల్లో కలిపి ఆమె సుమారు 50 వేలకు పైగా పాటలను పాడారు. 1938 ఏప్రిల్ 23న గుంటూరు జిల్లా రేపల్లె మండలం పల్లపట్ల గ్రామంలో ఎస్.జానకి జన్మించారు. తెలుగు చలన చిత్రసీమంలో ఆణిముత్యాల్లాంటి

మిగతా 2వ పేజీలో...

- హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ కారిడార్
- దేశంలో 7 బుల్లెట్ ట్రైన్లకు మూడు తెలంగాణకే
- దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునీకీకరణ
- ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తి
- వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర అంశంపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్







**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామన్నారు. దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు.ఇవి అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు..

మిగతా 2వ పేజీలో...



## వియత్నాంలో ఘోర ప్రమాదం

- పర్యాటక బోటు బోల్తా పడి 19మంది జలసమాధి
- పలువురు పరిస్థితి విషమం.. ఆస్పత్రిలో చికిత్స
- విహార యాత్రకు వెళ్లిన తెలుగువాళ్లు పలువురు మృతి
- మృతుల్లో కడప, మచిలీపట్నంలకు చెందిన వారు
- రంగంలోకి దిగిన భారత ఎంబసీ..హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు

2లో

## నన్ను చంపాలనుకుంటే ఇరాన్ మటాష్

- వేయి క్షిపణులు ఇరాన్‌పై ఏకకాలంలో దాడి
- ఊహించని విధంగా ఇరాన్‌ను అంతం చేస్తాం
- సైన్యానికి ఆదేశాలు ఇచ్చి పెట్టా
- సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ హెచ్చరికలు



2లో

## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

- ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుంది
- ప్రవాస భారతీయులు కృషి ఇందుకు ప్రధాన కారణం
- న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ



**ఆక్లాండ్, నీలగిరివార్త డెస్క్:**
భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభిం చేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతవ-ువుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కార-ణమన్నారు. న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను

మిగతా 2వ పేజీలో...

## కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

- మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలన్న ఎన్‌డిఎస్ఎ
- బిఆర్ఎస్ సూచనలతోనే మాట మార్చిన ఈటెల
- జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు
- ఈటెల, బిఆర్ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ



**హైదరాబాద్, నీలగిరివార్త :**
కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. శనివారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ

మిగతా 2వ పేజీలో...

## కాలం తెచ్చిన కరువు కాదు

- గోదావరిలో నీళ్లు ఉన్నా ఉపయోగించుకోని దరిద్రం
- కావాలనే నీటిని వృధాగా వదులుతున్నారు
- మీడియా సమావేశంలో మరోమారు కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**
ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 2022 వరదల ఫోటోలు చూపి కన్నెపల్లి మునిగిందని అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒకవైపు నీళ్లు లేక రైతులు ఏడుస్తుంటే.. రేవంత్ రెడ్డి ఏమో మా మీద కోపంతో నీళ్లు ఉన్నా కూడా ఇవ్వడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఎక్కడా నీళ్లు లేకపోయినా కన్నెపల్లిలో మాత్రం నీళ్లు ఉన్నాయని.. మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు అన్ని జలాశయాలు నింపొచ్చునని కేటీఆర్ వివరించారు. రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసి అయినా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ హితవు పలికారు. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసింది. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీళ్లు ప్రవహిస్తున్నాయి, కానీ 94 మీటర్లకే పంపులు ఆన్ చేయవచ్చు. మరో 100 రోజులు కన్నెపల్లి

మిగతా 2వ పేజీలో...



## కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

**మరోమారు ప్రభుత్వంపై హరీష్ రావు ఆరోపణలు**

**సిద్దిపేట, నీలగిరివార్త :**
ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నది కాలం తెచ్చిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధితో తెచ్చిన కరువు అని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. గోదావరి నదిలో కావలసినన్ని నీళ్లు ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఈర్ష్యతో కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ప్రభుత్వం కావాలనే ఆన్ చేయడం లేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్

మిగతా 2వ పేజీలో...

## పిల్లలే మన నిజమైన సంపద

- జనాభా నియంత్రణ కాదు..
- జనాభా సంరక్షణ నినాదం రావాలి
- దక్షిణాదిలో జనాభా తగ్గడం ఆందోళనకరం
- ప్రపంచ జనాభా దినోత్సవంలో చంద్రబాబు



**విజయవాడ, నీలగిరివార్త :**
జనాభా నియంత్రణ కాదు.. జనాభా సంరక్షణ నినాదం రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు జనాభా తగ్గాలని అందరం కోరుకున్నామని, ఇద్దరికంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చెప్పామని అన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారుతు న్నాయని తెలిపారు. పిల్లలే సంపద అనే మాటను నిజం చేస్తామన్నారు. విజయవాడలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా తగ్గిపోతోంది. యువత ఆశలు, ఆకాంక్షలను సాకారం చేయాలి. ఆడపిల్లలు ఇప్పుడు ఇంటికి భారం కాదు.. ఆస్తి. ఐటీ చదువుకోవాలని గతంలో ఆడపిల్లలను ప్రోత్సహించా.

మిగతా 2వ పేజీలో...

## సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు



- హైదరాబాద్‌లో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ హబ్
- టీ-వర్క్స్‌లో ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నీలగిరివార్త :**
సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ కెమికల్ మెకానికల్ పాలిషింగ్ ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శనివారం ప్రారంభించారు. జపా-న్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని

మిగతా 2వ పేజీలో...

## డ్రగ్స్ మాఫియాపై ఈగిల్ ఉక్కుపాదం

**ఏడాది కాలంగా ఏడుటన్నుల గంజాయి స్వాధీనం**

**హైదరాబాద్, నీలగిరివార్త :**
డ్రగ్స్ మాఫియాపై తెలంగాణ ఈగల్ ఫోర్స్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత ఏడాదిలో ఏకంగా ఏడు టన్నుల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణను డ్రగ్స్ ట్రాన్సిట్ హబ్‌గా మార్చే ప్రయత్నాలకు చెక్ పెట్టారు. ఈగల్ అధికారులు, ఇంటెలిజెన్స్‌తో దేశవ్యాప్తంగా వరుసగా భారీగా డ్రగ్స్‌ను సీజ్ చేశారు. రాంచీలో 500 కిలోలు, ఒడిశాలో 500 కేజీలు, తాజాగా 385 కిలోల గంజాయిని స్వా-ధీనం చేసుకున్నారు. ఏడు రోజుల నిఘాతో డ్రగ్స్ రవాణా ముఠా ఆగడాలను



మిగతా 2వ పేజీలో...

# సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

**విమాన సర్వీసులను పెంచాలని కోరిన సిఎం**



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమిరేట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సర్హన్ శనివారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరేట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరేట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరేట్స్ఎ-38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరేట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరేట్స్ ఆపరేషన్స్ కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్సిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఎమిరేట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు.

# పిల్లలే మన నిజమైన సంపద

.. మొదటిపేజీ తరువాయి

వరకట్నం కాదు.. ఆడపిల్లలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. పిల్లలు వద్దనుకునే దంపతులు పెరగడం దురదృష్టకరం అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏటా జనాభా తగ్గిపోతోంది. నగరాలు, అర్బన్ ప్రాంతాల్లో జనాభా బాగా తగ్గిపోతోంది. పిల్లల సంఖ్య తగ్గి.. వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. ఇంట్లో పెద్దలు లేకపోతే పిల్లల పెంపకంలో అనేక ఇబ్బందులు వస్తాయి. పిల్లలే మన రాష్ట్ర సంపద.. వారితోనే ఆర్థిక ప్రగతి. సరిపడా జనాభా లేకుంటే అనేక సమస్యలు వస్తాయని హెచ్చరించారు. పిల్లల్ని పెంచే బాధ్యతను తండ్రి కూడా తీసుకోవాలి. ఇంటిపని, వంటపని అనే తేడా లేదు. అన్నింట్లోనూ మగవాళ్లు సాయం చేయాలి. సంజీవని కింద డిజిటల్ ఆరోగ్య రికార్డులు తీసుకుంటున్నాం. మెంటల్ సిక్‌నెస్ అతిపెద్ద సమస్యగా తయారైంది. సోషల్ మీడియా వల్ల మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. విలువైన సమయం వృథా చేసుకుంటున్నారు. నేటి యువత యోగా, ధ్యానం అలవరచుకోవాలని సూచించారు. 60 ఏళ్ల దాటాక సమాజం కోసం పని చేయాలి. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలి. నైపుణ్యాలు పెంచుకోవాలి. నియంత్రణ లేకుంటే ఏ టెక్నాలజీ అయినా ప్రమాదమే. ప్రతి ఒక్కరూ జీవితాన్ని సరిగా ప్లాన్ చేసుకోవాలి. జనాభా తగ్గిపోతే అనుకున్న లక్ష్యాలు సాధించలేం. 2040కి స్వర్ణాంధ్ర సాధించుకునే సత్తా మనకుందని అన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం 2026 చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.

# సెమీకండక్టర్ రంగంలో ముందడుగు

.. మొదటిపేజీ తరువాయి

ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# కావాలనే కన్నెపల్లి పంపులుతెరవడం లేదు

.. మొదటిపేజీ తరువాయి

మండలం తిమ్మాయ్ పల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట జిల్లా పెద్దమ్మ తల్లి రేవంత్ రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఎంతటి కరవు వచ్చినా రైతాంగానికి నీరందించేలా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, మోటార్లు ఆన్ చేస్తే రంగనాయక సాగర్ నిండి, సిద్దిపేట నియోజకవర్గంలోని దాదాపు 70 నుంచి 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో ఒక్క ఎకరం కూడా పండలేదని వెల్లడించిన ముఖ్యమంత్రి తిమ్మాయిపల్లి గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడితే అర్థమవుతుందని అన్నారు. తిమ్మాయిపల్లిలో తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, కాళేశ్వరం జలాల రాకతో ఈ ప్రాంతం బంగారు పంటలతో కళకళలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు.ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు నర్మెట ఫ్యాక్టరీ ద్వారా అద్భుతమైన ఆదాయం లభిస్తోందని తెలిపారు.

# డ్రగ్స్ మాఫియాపై ఈగిల్ ఉక్కుపాదం

.. మొదటిపేజీ తరువాయి

ఆటకట్టించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దులో 385 కేజీల గంజాయిని ఈగల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏడు రోజుల పాటు నిఘా ఉంచి డ్రగ్స్ రవాణా ముఠాను ట్రాక్ చేశారు. ఒడిశాలోని జయ్‌పూర్ సమీపంలోని దేవఘాటి నుంచి బయలుదేరిన గంజాయి లోడ్‌ను నిరంతరం ఫాలో అయ్యారు. కోల్‌కతా, ముంబై జాతీయ రహదారిపై గంజాయి వాహనాన్ని ఎన్సీబీ రాయ్‌పూర్ బృందం అడ్డుకుంది. మహారాష్ట్ర, రాజస్థాన్‌కు తరలిస్తున్న గంజాయిని గమ్యానికి చేరకముందే స్వాధీనం చేసుకున్నారు. కేసులో రాజస్థాన్‌కు చెందిన డ్రైవర్ మహదేవ్ భీల్‌ను అరెస్ట్ చేశారు. తెలంగాణ ఈగల్ ఫోర్స్ అధికారులు ఇచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎన్సీబీ అధికారులు ఆపరేషన్ విజయవంతం చేశారు. రాష్ట్ర సరిహద్దులు దాటి డ్రగ్స్ మాఫియాపై ఈగల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. జాతీయ స్థాయి డ్రగ్స్ వ్యతిరేక పోరులో కీలక శక్తిగా ఈగల్ అధికారులు మారారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ లక్ష్యంతో మరింత దూకుడుగా ఈగల్ అధికారులు చర్యలు చేపట్టారు. డ్రగ్స్‌పై సమాచారం ఉంటే వెంటనే 1908 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఈగల్ అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఓటిటి సినిమాలకు కూడా సెన్సార్ షిప్

**తాజా పరిణామాలతో కేంద్రం యోచన**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** భారతదేశంలో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ హాట్‌స్టార్ వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్‌లపై కేంద్ర ప్రభుత్వం నిఘా పెంచాలని చూస్తుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న సమాచార సాంకేతిక రూల్స్, 2021 స్థానంలో సరికొత్త కఠిన నిబంధనలను తీసుకురావడానికి కసరత్తులు జరుగుతున్నట్లు సమాచారం. ప్రస్తుత విధానం ప్రకారం, ఓటీటీ కంటెంట్‌ను థియేటర్లలో విడుదలయ్యే సినిమాల మాదిరిగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ముందస్తుగా పరిశీలించి ఎటువంటి సర్టిఫికేట్ ఇవ్వదు. ఇదంతా ఐటీ రూల్స్, 2021 పరిధిలోని డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్ ప్రకారమే నడుస్తోంది. దీనివల్ల ఆయా ప్లాట్‌ఫామ్‌లు తమ కంటెంట్‌ను వయస్సు ఆధారంగా విభజించి, కేవలం స్వీయ నియంత్రణ మాత్రమే పాటిస్తున్నాయి. అయితే, ఇటీవల కొన్ని ఓటీటీ సినిమాలు, వెబ్ సిరీస్‌లలో మితిమీరిన బోల్డ్ సీన్లు, బూతులు మరియు వివాదాస్పద రాజకీయ, సామాజికాంశాలు ఎక్కువవుతున్నాయనే ఫిర్యాదులు ప్రభుత్వానికి పెద్ద ఎత్తున అందాయి. తాజా ఉదాహరణగా, పంజాబీ నటుడు దిల్జీత్ దోసాంజ్ నటించిన 'సత్లుజ్' సినిమా నిలిచింది. ఈ చిత్రం థియేట్రికల్ విడుదల కోసం సెన్సార్ బోర్డ్ వద్దకు వెళ్లినప్పుడు ఏకంగా 120కి పైగా కట్స్ చెప్పారు. అందుకు నిర్మాతలు నిరాకరించి, నేరుగా ఓటీటీ వేదికపై విడుదల చేసినప్పటికీ, వివాదం రేగడంతో కేవలం 48 గంటల్లోనే ఆ సినిమాను తొలగించాల్సి వచ్చింది. ఇలాంటి ఘటనల నేపథ్యంలోనే, థియేటర్ల కోసం కాకుండా నేరుగా డిజిటల్ వేదికలపై వచ్చే కంటెంట్‌కు కూడా ముందస్తు పర్యవేక్షణ ఉండాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుంది.

# షాబాద్ హత్యల ఘటన అత్యంత దారుణం

- నిందితుడికి బెయిల్ రాకుండా ఎందుకు అడ్డుకోలేదు
- ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫలమే అన్న కెటిఆర్

**హైదరాబాద్, నీలగిరివార్త :** పోక్సో కేసు పెట్టారనే కక్షతో రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. షాబాద్‌లో జరిగిన సంఘటన అతి దారుణమైంది. అందరం కూడా కలత చెందే ఒక దరిద్రమైన వార్త అని కేటీఆర్ అన్నారు. పోక్సో లాంటి ఘటన జరిగిన తర్వాత, ఒక మైనర్ బాలిక మీద అత్యాచారం జరిగిన తర్వాత వారికి బెయిల్ ఇవ్వడం.. బెయిల్ ఇచ్చే క్రమంలో న్యాయమూర్తుల దగ్గర ప్రభుత్వం తన వాదనలను పటిష్టంగా వినిపించకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని అనుకుంటున్నానని అన్నారు.. ఏ అమ్మాయి మీదైతే అత్యాచారం జరిగిందో.. అఘాయిత్యం జరిగిందో.. ఆ అమ్మాయి, కుటుంబసభ్యులు భయపడుతూ దయచేసి ఆ దుర్మార్గుడికి బెయిల్ ఇవ్వొద్దు అని చెప్తుంటే కూడా మీరు పెడచెవిన పెట్టి కోర్టులో న్యాయమూర్తికి సరిగ్గా నివేదించకపోవడం వల్ల ఈ దుర్మార్గం జరిగిందన్నారు. షాబాద్‌లో జరిగిన ఆరు హత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలు.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన హత్యలేనని కేటీఆర్ అన్నారు. ఈ ఆరుగురి హత్యకు కచ్చితంగా హోంశాఖ వైఫల్యం, నిందితుడికి బెయిల్ వచ్చేలా నిర్లక్ష్యంగా వాదించిన న్యాయవాదుల వైఫల్యమే కారణమన్నారు. రేవంత్ రెడ్డి కచ్చితంగా సమాధానం చెప్పాలి. ఇట్లాంటి దుర్మార్గులకు బెయిల్ ఎందుకు ఇస్తున్నరు. ఏ కారణం చేత వాళ్లకు బెయిల్ ఇచ్చి ఈ మానవ మృగాలను సమాజంలోకి మీరు వదులుతున్నారు. ఎవరు బాధ్యులు..? అని కేటీఆర్ అడిగారు. ఓ ఆడపిల్ల తండ్రిగా అడుగుతున్నా.. ఎంత బాధ అవుతది.. అఘాయిత్యం జరుగడమే ఘోరమంటే.. అఘాయిత్యం



జరిగిన తర్వాత పబ్లిక్‌గా వచ్చి చెప్పుకోవడమే భయంకరమైన పరిస్థితి అంటే దాని మీదికెళ్లి ఇవాళ ఆ మానవ మృగాలకు బెయిళ్లు ఇచ్చి వాళ్ల పలుకుబడి, డబ్బులను ఉపయోగించుకొని అఘాయిత్యాలు చేస్తుంటే సిగ్గులేకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నోరు మూసుకుని కూర్చుని.. ఏ ధైర్యంతో రేపటి రోజున ఆడపిల్లలు ఏమన్నా జరిగితే బయటకు వచ్చిఫిర్యాదు చేస్తరని ప్రశ్నించారు.

# వియత్నాంలో ఘోర ప్రమాదం

- పర్యాటక బోటు బోల్తా పడి 19మంది జలసమాధి
- విహార యాత్రకు వెళ్లిన తెలుగువాళ్లు పలువురు మృతి

**హనోయ్, నీలగిరివార్త డెస్క్:** వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు ఒక్కసారిగా తీవ్రమైన అలలకు బోల్తా పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది తెలుగు పర్యాటకులు జలసమాధి అయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులతో కలిసి నేవీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 11: 30 గంటలకు బోటు ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ఓ మొబైల్ కంపెనీ తరపున డీలర్స్ టూరిస్ట్‌లుగా వెళ్లారు. ఏపీ నుంచి 30, తెలంగాణ నుంచి 45 మంది వెళ్లారు. ప్రమాదం జరిగిన సమ-



యంలో ఎవరూ కూడా లైఫ్ జాకెట్లు వేసుకోలేదని తెలుస్తోంది. ఇక మృతుల వివరాల కోసం అధికారులు హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాలు కంట్రోల్ రూమ్‌లను సంప్రదించవచ్చని, ఎలాంటి సం-శయానికైనా, సందేహాలకైనా తాము అందుబాటులో ఉన్నామని భారత మిషన్ తెలిపింది. మొత్తం బోటులో 75 మంది భారతీయులు ఉండగా.. ఎక్కువగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు, తమిళనాడు వాసులు చనిపోయినట్లుగా తెలుస్తోంది.

# నన్ను చంపాలనుకుంటే ఇరాన్ మటాష్

**సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ హెచ్చరికలు**

**వాషింగ్టన్, నీలగిరివార్త :** అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరినప్పటికీ.. ఉద్రిక్తతలు ఏమాత్రం సమసిపోలేదు. రెండు దేశాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ వారు తనను హత్య చేయాలని ప్రయత్నిస్తే.. క్షిపణుల వర్షం తప్పదని హెచ్చరించారు. డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి ఘాటైన హెచ్చరిక జారీ చేశారు.



తనపై హత్యాయత్నం చేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తే, ఆ దేశంపై క్షిపణుల వర్షం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. తాము ఇప్పటికే 1,000 క్షిపణులను సిద్ధం చేసి ఉంచామని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే వేల క్షిపణులతో భారీ ప్రతీకార దాడులు జరుగుతాయని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. నన్ను హత్య చేయాలని ఇరాన్ ప్రయత్నిస్తే భారీ విధ్వంసం తప్పదు. 1,000 క్షిపణులు ఇప్పటికే లక్ష్యాలను గురిపెట్టి సిద్ధంగా ఉన్నాయి. అంతటితోనే ఆగదు. అవసరమైతే మరిన్ని దాడులు జరుగుతాయి. ఇప్పటికే ఈ విషయమై సైన్యానికి ఆదేశాలు అందాయి. ఇరాన్‌లోని అన్ని ప్రాంతాలను ధ్వంసం చేయడానికి అమెరికా సైన్యం సిద్ధంగా ఉంది' అని ట్రంప్ హెచ్చరించారు.

# భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

.. మొదటిపేజీ తరువాయి

ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర-యుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి



వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు.

# కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

.. మొదటిపేజీ తరువాయి

పట్టించేలా బిఆర్ఎస్ నేతలు, ఎంపి ఈటెల చేస్తున్న ప్రకటనలు దారుణమన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్‌డి ఎస్ఎ ఇచ్చిన నివేదిక, ఆదేశాల మేరకు తాము నడుచుకుంటున్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి, ఎన్‌డిఎస్ఎ ఆధ్వ ర్యంలో కాళేశ్వరం నీటిని ఎత్తి పోస్తే తమకు అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఎన్‌డిఎస్‌ను కలసి నీటిని ఎత్తి పోసేందుకు అనుమతి తెస్తే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్నారు. ఎన్‌డి ఎస్ఎ ఆదేశాల మేరకు మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచామని అన్నారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుంద న్నారు. అలా కాకుండా పారుతున్న నీటని ఎత్తిపోయడం సాధ్యం కాదన్నారు. ఇకపోతే పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నామని చేస్తున్న ఆరోపణలపైనా సిఎం మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసుకునే వరకు పట్టిసీమను కట్టుకున్న విషయం ఆనాటి మంత్రి హరీష్ రావుకు తెలియదా అన్నారు. కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేయడంపై మండిపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నీటిని ఎత్తి పఓయడం కుదరదని సిఎం తేల్చారు. ఒకవేళ గేట్లు మూస్తే భద్రాచలం వరకు ముంపు తప్పదని ఎన్‌డిఎస్ఎ తెలిపిందని అన్నారు. కేసీఆర్ హయాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించాక, కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారన్నారు.బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందన్నారు. లోపాలు సవరించాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్దాలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నరహంతకుడిని పట్టుకోండి

.. మొదటిపేజీ తరువాయి

వ్యవహరించిన పోలీసులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. షాబాద్‌లో బాధితులను కలిసి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సంఘీభావం తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఐ, ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల బంధువులు షాద్‌నగర్-కంది రహదారిపై బైఠాయించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. ఇదిలావుంటే ఆరుగురు దారుణ హత్యకు గురైన ఘటనపై పోలీసులు కీలక ప్రకటన చేశారు. నిందితుడు రాజ్‌కుమార్‌పై రూ.2 లక్షల రివార్డు ప్రకటించారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి ఈ మొత్తాన్ని అందజేస్తామన్నారు. ఈ ఘటనలో షాబాద్ ఎస్సై రమేశ్‌ను సస్పెండ్ చేసినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వెల్లడించారు. మరోవైపు పరారీలో ఉన్న నిందితుడి కోసం 10 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, టోల్‌ఎ÷-లాజా వివరాల ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్ కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు కుమారులతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి లక్ష్మి, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో నరికి చంపిన విషయం తెలిసిందే. అనంతరం బాలికను దైవాల గూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీపంలోకి తీసుకెళ్లి పీక కోసి హత్య చేశాడు. అనంతరం దైవాలగూడలోని తన ఇంటికొచ్చి భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు.

# ప్రముఖ గాయని ఎస్.జానకి కన్నుమూత

.. మొదటిపేజీ తరువాయి

పాటలకు ఆమె ప్రాణం పోశారు. తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో అద్భుతమైన పాటలను పాడారు. ఆమె గాన మాధుర్యానికి నాలుగు జాతీయ అవార్డులు సహా, 33 వివిధ సినీ అవార్డులు వరించాయి. సంగీత ప్రపంచానికి ఆమె సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2013లో పద్మభూషణ్‌తో సత్కరించింది. తొలితరం ఘంటసాల నుంచి మలితరం బాలసుబ్రహ్మణ్యంతో కలిసి అద్భుత గీతాలు ఆలపించారు. పగలే వెన్నెలా అంటూ పలకరించిన మన జానకి లేదన్న విషయం సినీ ప్రపంచాన్ని దిగ్భ్రమకు గురిచేసింది. ప్రియమైన అమ్మమ్మ, దిగ్గజ గాయని ఎస్.జానకి కన్నుమూశారన్న వార్త తెలియజేయడానికి ఎంతో విచారిస్తున్నా. కుటుంబ సభ్యుల ప్రేమ, ఆప్యాయత మధ్య ప్రశాంతంగా మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె అద్భుతమైన జీవితాన్ని గడిపారు. తన గానంతో లక్షల మందికి ఆనందింపజేశారు. ఆమె ఒక దిగ్గజ గాయని. ఆమె పాటలు మధుర జ్ఞాపకాలు. ఈ దుఃఖ సమయంలో మా కుటుంబ ఏకాంతను గౌరవించాల్సిందిగా కోరుతున్నా' అని అప్సర తెలిపారు.

# బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

.. మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుందన్నారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అశ్విని వైష్ణవ్ అన్నారు. తెలంగాణకు ఇప్పటికే ఐదు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మరిన్ని సేవలు ప్రారంభమవుతాయని చెప్పారు. గత 12 ఏళ్లలో దేశవ్యా ప్తంగా 36,000 కి.మీ. కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మించామని తెలిపారు. అలాగే 2,700 కి.మీ. డెడికేటెడ్ ÷-రెట్ కారి డార్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. దేశంలోని రైల్వే నెట్‌వర్క్‌లో 99.4శాతం విద్యుద్దీకరణ పూర్తయిందని, దీంతో డీజిల్‌పై ఆధారపడటం దాదాపు పూర్తిగా తగ్గిపోయిందని చెప్పారు.

# కాలం తెచ్చిన కరవు కాదు

.. మొదటిపేజీ తరువాయి

వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుంది. 100 రోజుల్లో రోజుకి 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల లిఫ్ట్ చేస్తే, గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని ప్రభుత్వానికి రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. మా మీద కక్షతో రైతుల నోట్లో మట్టి కొట్టకు.. కాళేశ్వరం ప్రా-జెక్టును బద్నాం చేసే కుట్రలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా వాళ్లని ఆగం చేయకు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ కోరారు. గోదావరిలో కళ్ల ముందు లక్ష క్యూసెక్కుల నీళ్లు వరదలాగా కిందకి పోతుంటే అక్కడ ఎత్తిపోయడానికి నీళ్లు లేవు అన్నవాడు బుర్రతక్కువ వాడా..? లేదా రైతుల కోసం ఈ పని చేయమన్నోడు బుర్రతక్కువ వాడా..? అని కేటీఆర్ అన్నారు. కన్నెపల్లి వద్ద 93 మీటర్ల నుండే నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంటే.. రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న రేవంత్ రెడ్డి బుర్రతక్కువ వాడివో కాదో చెప్పాలన్నారు. అలాగే మేడిగడ్డ వద్ద 97 మీటర్ల ఎత్తులో నీళ్లు పోతుంటే కళ్లు ఉండి చూడలేని నువ్వు బుర్రతక్కువ వాడివా.. లేదా వాస్తవాలు చూపించే మేము తెలివి లేనివాళ్లమో చెప్పాలని డిమాండ్ చేశారు.

# దేవరంగుల శ్రీను మృతి బాధాకరం సర్పంచ్ దున్న శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

నడిగూడెం గ్రామానికి చెందిన దేవరంగుల శ్రీను మృతి బాధాకరమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన దేవరంగుల శ్రీను శుక్రవారం అనారోగ్య కారణంతో మరణించడంతో మృతుడి నివాసం వద్ద ఆయన పార్థివ దేహం పై పార్టీ నాయకులతో కలిసి పూలమాలలేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో వార్డు సభ్యులు దున్నా లింగయ్య,నాగారపు సరస్వతి రాము, బాణాల సతీష్ కుమార్, గుండు మహేందర్ ప్రసాద్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ నాయకులు పందిరి వెంకటరెడ్డి బాణాల నాగరాజ్, కాసాని వెంకన్న,ఎలక రామిరెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి,కత్తి విజయ్,గుండు విజయరామారావు, షేక్ మౌలానా,కాసాని పుల్లయ్య,పల్లపు గోపాల్, గుంజా వెంకన్న,గుంజా తిరుమలేష్,గుంజ శ్రీకాంత్, పల్లపు రాజు, దేవరంగుల రాము,తదితరులు ఉన్నారు.



# డిసిసి నూతన పదవులకు ఎంపికైన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే

## పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ”లో నూతనంగా వివిధ బాధ్యతలకు నియమితులైన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఆలంపల్లి నర్సింహా , ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ , ప్రధాన కార్యదర్శులు కుక్కల గోవర్ధన్ రెడ్డి , హనుమంతు వెంకటేష్ గౌడ్ , ఊట్కూరు వేమన్ రెడ్డి , ఎరుకల వెంకటయ్య గౌడ్ , మేకల రాజేందర్ రెడ్డి , కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పోసిరెడ్డి సంతోష్ రెడ్డి, అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి , కార్యదర్శులు జర్పుల భధ్య నాయక్ ,నల్లవెల్లి రాజేష్ రెడ్డి , లోకసాని ý , వీరబోయిన యల్లయ్య యాదవ్ , మద్దిమడుగు రామస్వామి కి దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా, క్రమశిక్షణతో, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ నాయకత్వం తప్పకుండా గుర్తిస్తుందని, వారి సేవలకు తగిన గౌరవం, బాధ్యతలు, పదవులు లభిస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల కష్టానికి ఎప్పుడూ విలువ ఉంటుందని, పార్టీ అభివృద్ధి కోసం శ్రమించే వారికి



భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులందరూ జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవర్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ముక్క మాల వెంకటయ్య గౌడ్ ఎన్నిక

**దేవరకొండ నీలగిరి వార్త**



నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కమిటీని నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత పీసీసీ ఆదేశాల మేరకు శనివారం అధికారికంగా ప్రకటించారు. దేవరకొండ నియోజకవర్గం లోని నేరేడుగొమ్ము మండలంలోని నేరడు గొమ్ము గ్రామానికి చెందిన దేవరకొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడుగా నియామకం చేశారు. ఈ సందర్భంగా ముక్కమాల వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ తనను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమకం చేయడానికి సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేతకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గతంలో చేపట్టిన పదవులు నేరేడుగొమ్ము గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా తన భార్య పనిచేస్తుందని ఉమ్మడి చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి పనిచేస్తూకాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన నేరేడు గొమ్ము సర్పంచ్ సుధాకర్డిసిసి ఉపాధ్యక్షుడిగా నియామకమైన తన గురువు ముక్క మాల వెంకటయ్య కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు నేరడు కొమ్ము సర్పంచ్ సుధాకర్ తెలిపారు.

# ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్ ను కలిసిన చేనేత సహకార సంఘం చైర్మన్, పి ఎస్ టి లు సభ్యులు

## చేనేత సహకార సంఘం ప్రతినిధుల మర్యాదపూర్వక భేటీ

## అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ చేనేత సహకార సంఘం నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు చైర్మన్ కార్యవర్గ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత సహకార సంఘం చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన చేరుపల్లి బాలరాజు, వైస్ చైర్మన్ చిలువేరు స్వామి నందీశ్వర్,, సెక్రటరీ పున్న గోవర్ధన్, కోశాధికారి వనం శ్రీను ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చేనేత కార్మికులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి చర్చించారు. తమ సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ చేరుపల్లి బాలరాజును, ఇతర డైరెక్టర్లను ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శాలువాలతో సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “సహకార సంఘం సభ్యులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. చేనేత సహకార సంఘం అభివృద్ధికి నూతన డైరెక్టర్లు చిత్తశుద్ధితో కృషి చేయాలి” అని సూచించారు.?ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత,మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పగిడిమర్రి రఘురాములు, గుర్రం నిరంజన్, సిరిపోతు శ్రీరాములు, పగిడిమర్రి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా లోకసాని కృష్ణ నియామకం

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయి పదవుల నియామకాన్ని నలగొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత శనివారం ప్రకటించారు. దేవరకొండ నియోజకవర్గం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రెండు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ లోకసాని కృష్ణను జిల్లా కార్యదర్శిగా నియామకం చేసినట్లు తెలిపారు. గతంలో చేపట్టిన పదవులు కొత్తపల్లి గ్రామానికి చెందిన లోకసాని కృష్ణ 2006 నుండి 2011 వరకు మాజీ ఎంపీటీసీగా 2013 నుండి 18 వరకు గ్రామ మాజీ సర్పంచిగా 2018 మొన్నటి వరకు రెండు పర్యాయాలు నేరేడు గొమ్ము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొనసాగారు.

**దేవరకొండ ఎమ్మెల్యే, పీసీసీ ,డిసిసి ఎంపీ ,లకు కృతజ్ఞతలు**

తనపై నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియామకం చేయడం పట్ల పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , కు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డికి,డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేతకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా లోకసాని కృష్ణ**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని మండలంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ క్రిస్టియన్ వర్గాలను కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రతినిత్యం కార్యకర్తలతో మమేకమై యువత, మేధావులను, మహిళలను రైతులను,ను కాంగ్రెస్ పార్టీలో పనిచేసే విధంగా తన అడుగులు ఉంటాయని తెలిపారు.



# చేనేత సంఘం అధ్యక్షురాలిగా కర్నాటి వజ్రమ్మ ప్రమాణస్వీకారం

## గతంలో సంఘం అభివృద్ధిని చూసి గెలిపించారు

## సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం: మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం

**గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, జూలై 11:**

గట్టుప్పల్ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం శనివారం ఘనంగా పదవీ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టింది. సంఘం అధ్యక్షురాలిగా కర్నాటి వజ్రమ్మ-వెంకటేశం ప్రమాణస్వీకారం చేయగా, ప్రధాన కార్యదర్శిగా దోర్నాల నరేందర్, ఉపాధ్యక్షుడిగా పిశికె రాంబాబు, కోశాధికారిగా జెల్లా మహాలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా నారని జగన్, నామని వెంకటేశం, సామల యాదయ్య, చేరుపల్లి చంద్రమౌళి, చిలుకూరి విజయలక్ష్మి తదితరులు ప్రమాణస్వీకారం చేసి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ, గతంలో తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సభ్యులకు అందించిన సేవలను గుర్తించి మరోసారి సంఘ సభ్యులు తమపై విశ్వాసం ఉంచి గెలిపించారని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు అధికార పార్టీ నాయకులు డబ్బు సంచులతో ఎన్నికలను ప్రభావితం చేయాలని తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, చేనేత కార్మికులు అభివృద్ధినే విశ్వసించి తమకు విజయాన్ని అందించారని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, సంఘ ఆర్థిక బలోపేతం, సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేస్తామని చెప్పారు. సంఘాన్ని ఆదర్శవంతమైన సహకార సంఘంగా తీర్చిదిద్దేందుకు కొత్త పాలకవర్గం సమిష్టిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, చేనేత కార్మికులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.





# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత:

## బొమ్మరవేణి తిరుమల తిరుపతి:

**రామడుగు:నీలగిరి వార్త :**

రామడుగు మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యులు జిట్టవేణి అంజయ్య శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న గోపాలరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి అంజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కారుపాకల నరేష్ మామిడి నర్సయ్య బోయిని బాలయ్య పెసరి ఎల్లయ్య జిట్టవేణి రమేష్ జిట్టవేణి రాజు జిట్టవేణి రాకేష్ తదితరులు ఉన్నారు.





# దోషులకు శిక్ష పడేలా .. బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటాం: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

### కువైట్ లో మృతి చెందిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

### కోరట్ పల్లి లో ఎమ్మెల్యే పర్యటన

### బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా

నీలగిరి వార్త

ఇటీవల కువైట్ దేశంలో హత్యకు గురైన గుగ్లోత్ కైలాస్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉండడంతో పాటు నిందితులకు శిక్ష పడేలా చూస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం డిచ్ పల్లి మండలం కొరట్ పల్లి తండా లో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. కొడుకును కోల్పోయిన తల్లితండ్రులు ఎమ్మెల్యే వద్ద కన్నీరుమున్నీరయ్యారు. ఎలాగైనా తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. స్థానిక పోలీ సుల నుండి పలు వివరాలు అడిగి తెలు సుకున్నారు. పరారీలో ఉన్న మరొకరిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. కాగా తక్షణ సాయంగా రూ. 10 వేలు కుటుంబానికి అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించి మాట్లాడుతూ.. ఇటీవల కువైట్ లో కైలాస్ అనే వ్యక్తి మృతి చెందగా.. పక్క గ్రామస్తులే హత్య చేసినట్లుగా ప్రాథమిక నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. కాగా బ్రతుకు దెరువు కోసం ఇతర దేశాలకు వెళ్లి ఉద్యోగం చేస్తున్న యువకుడు ఇలా అకాల మృతి చెందడం బాధాకరం అన్నారు. ఈ ఘటనలో ఇప్పటికే సంబ ంధిత అధికారులతో మాట్లాడడంతో పాటు.. ఎన్నారై రాష్ట్ర అధికారులతో



మాట్లాడినట్లు చెప్పారు. బాధితులకు ప్రభుత్వం పరంగా అందాల్సిన సహాయం అందిస్తామన్నారు. అదే విధంగా ఇప్పటికే నిందితుల్లో ఒకరిని కువైట్ లో పోలీసులు అదుపులోకి తీసుకోగా .. మరొకరు పరారీలో ఉన్నట్లు పోలీసుల ద్వారా తెలిసిం దన్నారు. త్వరలోనే అతన్ని కూడా అదుపులోకి తీసుకొని చట్టప్రకారం వారికి శిక్ష పడేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబర్ సింగ్, మునిపల్లి సాయ రెడ్డి, అమృతపూర్ గంగాధర్, పొలసాని శ్రీనివాస్, తారాచంద్ నాయక్, రాంచందర్ గౌడ్, శ్యాంసన్, జహూర్, సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండలో ప్రత్యేక ఓటరు హెల్ప్ డెస్క్ ప్రారంభం:

### ప్రజలకు అందుబాటులో బి.ఎల్.ఓ బృందం తాసిల్దార్ సంజీవ్ కుమార్

దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, దేవరకొండలోని టిటిడి కళ్యాణమండపం వద్ద ఓటర్ల కోసం ప్రత్యేక 'హెల్ప్ డెస్క్'ను ఏర్పాటు దేవరకొండ తాసిల్దార్ సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ హెల్ప్ డెస్క్‌ను దేవరకొండ తహశీల్దార్ సంజీవ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఓటర్ల నమోదు, ఓటరు కార్డులో సవరణలు, చిరునామా మార్పులు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక ప్రజలకు వేగంగా అందించడం ఈ హెల్ప్ డెస్క్ ముఖ్య ఉద్దేశ్యం. దరఖాస్తుల స్వీకరణ, ధ్రువీకరణ ప్రక్రియలో ఎలాంటి సందేహాలున్నా ప్రజలు నేరుగా ఈ హెల్ప్ డెస్క్‌ను ఆశ్రయించవచ్చని తహశీల్దార్ తెలిపారు. అందుబాటులో ఉన్న బి.ఎల్.ఓ బృందం:ప్రజలకు మెరుగైనసేవలు అందించేందుకు నిపుణులైన అధికారులను నియమించారు. వీరు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంజీవ్ కుమార్‌తో పాటు కౌన్సిలర్ కేతావత్ అజయ్ చంద్ర , బి.ఎల్.ఓలు యాదగిరి, పద్మ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఓటరు కార్డుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు కోరారు.




# చిలువేరు కాశీనాథ్ ని ఘనంగా సన్మానించిన చేనేత సహకార సంఘం ప్రతినిధులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ చేనేత సహకార సంఘం చైర్మన్ పాలకవర్గం పద్మశాలి నిత్య అన్నదాన సత్రాల మార్గదర్శకులు దేవరకొండ మాజీ సర్పంచ్ చిలువేరు కాశీనాథ్ ని శనివారం హైదరాబాదులోని పద్మశాలి సంఘం భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, చేనేత రంగం అభివృద్ధికి, నేతన్నల సంక్షేమానికి చిలువేరు కాశీనాథ్ అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని కొనియాడారు. వారి మార్గదర్శకత్వంలో సంఘం మరిన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం చైర్మన్ చెరిపెల్లి బాలరాజు,, వైస్ చైర్మన్ చిలువేరు స్వామి నందీశ్వర్, సెక్రటరీ పున్న గోవర్ధన్, ట్రెజరర్ వనం శ్రీనివాసులు,లతో పాటు మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పగిడిమర్రి రఘురాములు, సిరిపోతు శ్రీరాములు పగిడిమర్రి శ్రీనివాసులు, గుర్రం నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.



# స్థానికంగా నివాసం ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ ఖజానాను దోచుకునే అధికారులను ఉపేక్షించొద్దు

### ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి

### మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ

నీలగిరి వార్త

పినపాక నియోజకవర్గంలోని పలు ఏజెన్సీ మండలాల్లో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తూ స్థానికంగా నివాసం ఉండకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీ అలవెన్స్ పొందు తున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ లేదా ఉన్నతస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఏజెన్సీ అలవెన్స్‌ను కల్పిస్తోందన్నారు. అయితే కొందరు అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించకుండా సమీప పట్టణాల్లో ఉంటూ రోజూ రాకపోకలు చేస్తూనే ఏజెన్సీ అలవెన్స్ పొందు తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నా యని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు తమ బాధ్యత లను విస్మరించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే అది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యగా మారుతుందని ఆమె పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో అధికారులు అందుబాటులో లేక పోవడంతో గిరిజనులు, ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని అన్ని శాఖల్లో సమగ్ర విచారణ చేపట్టి, స్థానికంగా నివాసం ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికా రుల వివరాలను వెలుగులోకి తీసుకు రావాలని ఆమె డిమాండ్ చేశారు. నిబం ధనలకు విరుద్ధంగా అలవెన్స్ పొంది నట్లు తేలితే, సంబంధిత అధికారుల నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేయ డంతో పాటు శాఖాపరమైన, అవస రమైతే చట్ట పరమైన చర్యలు తీసుకో వాలని కోరారు. ప్రజల పన్నుల రూప ంలో వచ్చే ప్రతి రూపాయి ప్రజా ప్రయో జనాలకే వినియోగించబడాలని, ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి ఎట్టి పరిస్థితు ల్లోనూ అవకాశం ఇవ్వకూడదని ఆమె అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉంటూ ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించేలా ప్రభుత్వం కఠిన మైన పర్యవేక్షణ వ్యవస్థ ను అమలు



చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించి స్పష్టమైన చర్యలు ప్రకటించా లని, లేనిపక్షంలో ప్రజా సంఘాలు, గిరి జన సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ హెచ్చరించారు.

# చేరిపల్లి బాలరాజును సన్మానించిన ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా నియమితులైన చెరుపల్లి బాలరాజును దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నల్లగొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. చేనేత సహకార సంఘం అభివృద్ధికి పాలకవర్గంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, దేవరకొండ మాజీ సర్పంచ్ పున్నవెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హనుమంతు వెంకటేష్ గౌడ్, దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, దేవరకొండ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి రైస్, ఆరవ వార్డు కౌన్సిలర్ ఎండి యూనుస్ తదితరులు ఉన్నారు.



# కాటారం మండలంలో ముమ్మరంగా సర్ కార్యక్రమం





నీలగిరి వార్త :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని చిద్నెపల్లి, గారెపల్లి, కాటారం గ్రామాల్లో భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్, డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మన్న , డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మి రెడ్డి, సర్ కోర్డినేటర్ సి. తిరుపతి రెడ్డి, ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు కొట్టె ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లమరి రమేష్ ఆధ్వర్యంలో గ్రామాల ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల నమోదు, ఓటరు గణన, ఓటరు వివరాల ధృవీకరణ, అవసరమైన సవరణలు, మ్యాపింగ్ ప్రక్రియను ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఓటరు గణన ఫారాలను పంపిణీ చేయడంతో పాటు, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన యువతి, యువకులను కొత్త ఓటర్లుగా నమోదు చేశారు. అలాగే ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో అవసరమైన సవరణలు చేపట్టి, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిద్నెపల్లి సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, బీ ఎల్ ఏ లు, బీ ఎల్ ఓ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడైన యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత బీ ఎల్ ఓ లను సంప్రదించి సవరణలు చేసుకోవాలని సూచించారు. వారు మాట్లాడుతూ, ప్రతి ఓటు అమూల్యం. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అత్యంత కీలకం. అర్హులైన ప్రతి ఒక్కరూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఫొటోగ్రఫీ పోటీల్లో పొనగంటి రాజు అరుదైన ఘనత.

### జాతీయస్థాయి ఎఫ్ఐపీ పోటీల్లో ఒకే సర్క్యూట్‌లో 15 అవార్డులు..

జమ్మికుంట, నీలగిరి వార్త జూలై 11.

కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజు, జాతీయస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ (ఎఫ్ఐపీ) నిర్వహించిన పోటీల్లో ఆయన ఒకే సర్క్యూట్‌లో 2 మెమోరియల్ ట్రోఫీ బెస్ట్ ఎంట్రెంట్ అవార్డులు, 8 బంగారు పతకాలు, 5 ఎఫ్ఐపీ రిబ్బన్లు సాధించి మొత్తం 15 అవార్డులు కైవసం చేసుకున్నారు. ఒకే సర్క్యూట్‌లో ఇన్ని అవార్డులు సాధించడం అరుదైన ఘనతగా ఫోటోగ్రఫీ వర్గాలు కొనియాడుతున్నాయి. ఈ విజయంతో జమ్మికుంటకు జాతీయస్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది..

# జవహర్‌నగర్‌లో డంప్‌యార్డ్ వ్యతిరేక ఆందోళన..

## పలువురు నేతల ముందస్తు అరెస్టు

**జవహర్‌నగర్, జూలై 11 (నీలగిరి వార్త):**

జవహర్‌నగర్ డంప్‌యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు శనివారం చేపట్టిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. “గో బ్యాక్ డంప్‌యార్డ్” నినాదాలతో ఆందోళనకు సిద్ధమైన నిరసనకారులను పోలీసులు అడ్డుకుని పలువురు నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకుని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డంప్‌యార్డ్‌కు చెత్తను తరలించే వాహనాలను అడ్డుకునేందుకు రాస్తారోకో చేపట్టాలని ఉద్యమకారులు నిర్ణయించగా, ముందస్తు సమాచారం మేరకు పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నిరసనకారులను చెదరగొట్టి పలువురిని అదుపులోకి తీసుకున్నారు.
అరెస్టయిన వారిలో కాంగ్రెస్ నాయకుడు కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకురాలు లలిత యాదవ్, బీజేపీ ఓబీసీ నాయకుడు లక్ష్మీనారాయణ, నవోదయ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, ఓబీసీ ఛానల్ రిపోర్టర్ సందీప్ తదితరులు ఉన్నారు. డంప్‌యార్డ్ వల్ల కాలుష్యం, దుర్వాసన, ఆరోగ్య సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు. అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని, డంప్‌యార్డ్‌ను తక్షణమే తరలించాలని వారు డిమాండ్ చేశారు. జవహర్‌నగర్ ప్రాంతంలో భారీ పోలీసు బందోబస్తు కొనసాగుతుండగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.



# నిజాంపేటలో అంగరంగ వైభవంగా ప్రారంభించిన ధనిక సిల్వర్ జ్యువెలరీ షోరూమ్..

**కూకట్ పల్లి నీలగిరి వార్త ..**

హైదరనగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ లో శనివారం రోజు ఉదయం అంగరంగ వైభవంగా ధనిక సిల్వర్ జ్యువెలరీ షోరూమ్ ను ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిలుగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, స్థానిక శాసన సభ్యులు,పి ఎ సి చైర్మన్ అరెకేపూడి గాంధీ, హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు అమరవాది లక్ష్మి నారాయణ తదితరులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రిబ్బన్ కటింగ్, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యత గల జ్యూవెలరీ కస్టమర్ లకి అత్యాధునిక డిజైన్లతో అందించి ఆర్థికంగా అభివృద్ధి లోకి రావాలని ధనిక జ్యువెలరీ షోరూమ్ యజమానులు శ్రీనివాస్,మధులకి సూచిస్తూ ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షో రూమ్ సేల్స్ విభాగం ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలకి మంత్లీ స్కీమ్ లలో కూడా ఆభరణాలు కొనుగోలు చేసే అవకాశం కూడా కల్పించడం జరింగింది అనితెలిపారు. హైదరాబాద్ దిల్ సుకునగర్ లో మొదటి ధనిక సిల్వర్ జ్యువెలరీ షోరూమ్ ఇపుడు నిజాంపేట్ లో రెండో బ్రాంచ్ ను ప్రారంభోత్సవం చేయడం ఆనందంగా ఉందని కస్టమర్ దేవుళ్ళు ఆదరించి ఆశీర్వదిస్తారని తమ ఆశాభావం ను వ్యక్తం చేసారు.



# నేతాజీ నగర్ లో పర్యటించిన ఎమ్మార్వో..

## - ఇంటి ఇంటికి తిరిగి ఓటర్ గా నమోదు చేయాలని కోరిన బేరీ రాశీచందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ నమోదు ప్రక్రియ లో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బస్తీ లలో చాలా మంది నిరుపేదలు నివసిస్తున్నారు. కాబట్టి వారికి చదువు రాకపోవడంతో ఫారాలు నింపడం లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ కాలని అధ్యక్షుడు బేరి రాశీచందర్ యాదవ్ అన్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఆయన కోరిక మేరకునేతాజీ నగర్ కాలనీలో ఓటర్ నమోదు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు శేరిలింగంపల్లి ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి కాలనీలో పర్యటించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి నమోదు చేయాలని బిఎల్ఎ, బిఎల్ఓ లకు వివరించారు. కాలనీ అధ్యక్షులు రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు చొరవ తీసుకుని ప్రజలకు సహకరించాలని, ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తూ ఓట్లు గల్లంతు కాకుండా చూడాలన్నారు. అవసరమైతే అధికారుల ను పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అధికారి దీపక్ కుమార్, బి ఎల్ ఓ పరమేష్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, బుడగ జంగాల పంతం వెంకటేష్, పంతం శీను, నాగపురి నగేష్ యాదవ్, ఎండి జాఫర్, శివ యాదవ్, మరియు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ సభ్యులు కాలనీ పెద్దలు మహిళా సోదరుల యోజన నాయకులు పాల్గొన్నారు ఓటు మన హక్కు ఓటు నమోదు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించిన రామచందర్ యాదవ్.



# మియాపూర్ లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ ప్రగతి ఎంక్లేవ్ లో ప్రగతి కళా మండపం లో ఆదివారం 12 వ తేది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకూ ప్రసాద్ స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రముఖ వైద్యులచే ఉచితం గా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నారు. దీనిలో స్త్రీలు, పురుషులకు అవసరమగు వైద్య పరీక్షలు చేయించుకోవాల్సింది గా నిర్వాహకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు కోరుచున్నారు.



# సర్ ప్రక్రియను విజయవంతం చేయండి

## గడువుకు ముందే ఫామ్స్ ఇవ్వండి

## హెల్ప్ డెస్క్ ల వద్ద సందేహాల నివృత్తి

## ఫామ్స్ నింపేందుకు బీఎల్ఓ ల సహకారం

## ఓటర్లు 14వ తేదీలోపే పత్రాలను అందించాలి

## తాండూరు ఆర్డీఓ అనిత

**తాండూరు,జూన్ 11 :**



సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని తాండూరు ఆర్డీఓ అనిత సూచించారు. చాలామంది సర్ ఫామ్స్ ను నింపేందుకు తెలియక సందేహాలతో ఇంకా గడువుందిలే అని ఇంట్లోనే సర్ పత్రాలను పెట్టుకుంటున్నారని వారి కోసమే సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని తాండూర్ ఆర్డీవో అనిత పేర్కొన్నారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఫామ్స్ నింపడానికి రాని వారికి కోసం సర్ హెల్ప్ డెస్క్ లలో బిఎల్ఓ లు సహకరిస్తారని అన్నారు. ఆదివారం సెలవు దినం కాబట్టి ఓటర్లు పెద్ద ఎత్తున సర్ పత్రాలను బిఎల్ఓలకు అందజేయాలని సూచించారు. గడువు సమీపిస్తుండడంతో ఓటర్లు వేగవంతం చేయాలని కోరారు.గడువుందిలే అనే కారణంతో నిర్లక్ష్యం చేయరాదని ఓటర్లు సహకరించి సర్ ప్రక్రియను 14వ తేదీ లోపు ఓటర్లందరూ సహకరించి బిఎల్ఓ లకు పత్రాలను అందించాలని 14వ తేదీ తర్వాత ఎఎస్డి లిస్టు తయారు చేయడం,రెటీనాలైజేషన్( తీఖ్ఙశీఖ్రీఙయ్ఙశీఅ) ప్రక్రియ చేపడుతామని పేర్కొన్నారు. 14వ తేదీ తర్వాత ఆన్లైన్ ప్రక్రియ కూడా జరుగుతుంది కాబట్టి ఓటర్లందరూ సహకరించి 14వ తేదీ లోపే బిఎల్ఓ లకు పత్రాలను అందించాలని కోరారు.

# ఎస్ఐఆర్ డిజిటైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి:

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ (ఆన్‌లైన్) ప్రక్రియను ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం కుల్క చేర్ల మండలములో జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలం లో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు స్వీకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను గడువులోపు తప్పనిసరిగా ఆన్‌లైన్లో అప్లోడ్ చేసి డిజిటైజేషన్ ప్రక్రియను ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. అలాగే, ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే తమ సంబంధిత బి.ఎల్.ఓ లని సంప్రదించి ఫారాలను సమర్పించాలని ఆయన కోరారు. ఫారాలు సమర్పించని వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉన్నందున , అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని బి.ఎల్.ఓ లకు సమర్పించాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గర్ల్స్ )ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లో హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. పదవ తరగతి విదాము పదవ తరగతి చదివే విద్యార్థిని లు వంద శాతం ఉత్తీర్ణ త సాధించాలని సూచించారు. ఆగస్టు 15 వరకు యూనిఫామ్ కుట్టించి విద్యార్థులకు అందజేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు.
ఈ సందర్బంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. తనిఖీ లో భాగంగా మండల తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీ డిఓ రామకృష్ణ, డి ఇ ఓ, ఎం ఇ ఓ,సూపర్వైజర్లు, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.





# సరే నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**నీలగిరి వార్త**

ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ తప్పదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీఎల్‌వోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ (Special Intensive Revision) నమోదు ప్రక్రియలో అలసత్వం వహించే బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై ఎన్నికల సంగం నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అలసత్వం వహిస్తే విధుల నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో ఎస్ఐఆర్ నమోదు 14 శాతానికి, ఇతర మండలాల్లో సుమారు 50 శాతానికే పరిమితమైందని అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, 10 శాతం కంటే తక్కువ నమోదు చేసిన బీఎల్‌వోలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ కౌన్సియం చేసుకుంటూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా వీడియోలు, సందేశాలు పంపించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని స్పష్టం చేశారు. శని, ఆదివారాల్లో అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఎస్ఐఆర్ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించిన కలెక్టర్, ఈ నెల 20వ తేదీలోపు నమోదు ప్రక్రియను నూరు శాతం పూర్తిచేయాలని ఆదేశించారు.



ఎన్నికల కమిషన్ బృందం సర్ ప్రక్రియ పరిశీలనకు జిల్లాలో తనిఖీ చేయనున్న నేపథ్యంలో లక్ష్యాన్ని సాధించని బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఎన్నికల విధులు చాలా చాలా ముఖ్యమని ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా ఎన్నికల సంగం కఠిన చర్యలు తీసుకుంటుందని అందువల్ల సర్ ప్రక్రియను చాలా సీరియస్ గా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ అందరి భాధ్యత.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**నీలగిరి వార్త**

జల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని, ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టి భావి తరాలకు నీటి కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ?కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలశక్తి అభియాన్ 3.0 లో భాగంగా, జిల్లాలో ఈ నెల 6 వ తేదీ నుండి ఆగస్టు 5వ తేదీ వరకు నిర్వహిస్తున్న క్యాచ్ ది రెయిన్ నెల రోజుల ఇంటెన్సివ్ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలన్న అంశంపై మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జాతీయ జల మిషన్ జల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఈ క్యాంపెయిన్ పురోగతిని ప్రధానమంత్రి కార్యాలయం ప్రతిరోజూ పర్యవేక్షిస్తోందని, కావున అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో నీటి సంరక్షణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలు, విద్యాసంస్థలు, మున్సిపాలిటీ, అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలందరితో నీటి సంరక్షణపై జల ప్రతిజ్ఞ చేయించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జాతీయ జల మిషన్ రూపొందించిన జల ప్రతిజ్ఞ ముఖ్య ఉద్దేశాలను కలెక్టర్ వివరించారు. ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేస్తూ, దానిని అత్యంత ప్రామాణికమైనదిగా భావించి పొదుపుగా వినియోగించాలని సూచించారు. కురిసే ప్రతి వర్షపు చుక్కను పరిరక్షించేలా క్యాచ్ ద రెయిన్ కార్యక్రమానికి నీటి నిల్వలు పెంచేందుకు ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్, పంట గుంతలు నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. వీటి వివరాలను విధిగా జేఎస్ జెబి 3.0 పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.



నీటిని ఒక అమూల్యమైన సంపదగా భావించి, మన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పొరుగు వారిని కూడా నీటిని వృధా చేయకుండా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యలు చేపట్టి భావి తరాలకు నీటి కొరత రాకుండా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ జల మిషన్ లక్ష్యం నెరవేరాలంటే మనమంతా బాధ్యతగా జల సంరక్షణ ఉద్యమాన్ని ఒక ప్రజా ఉద్యమంగా చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో బ్యానర్లు, వాల్ పెయింటింగ్స్ ద్వారా ప్రచారం కల్పించడంతో పాటు, మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. అనంతరం జలసిరి ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఏపీ మాజీ పీసీసీ చీఫ్ జి.ఎస్. రావు కన్నుమూత నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) మాజీ అధ్యక్షులు, కొవ్వూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జి.ఎస్. రావు శనివారం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో మరణించారు. ఆయన వయస్సు 88 ఏళు ..తూర్పు గోదావరి జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన జి.ఎస్. రావు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక బాధ్యతలు చేపట్టిన ఆయన, ప్రజల మనిషిగా గుర్తింపు పొందారు. ఆయన మరణవార్త తెలియగానే తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో విషాదం నెలకొంది. పలువురు రాజకీయ ప్రముఖులు, పార్టీ నేతలు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. నిడదవోలు మాజీ ఎమ్మెల్యే, ఆయన కుమారుడు జి. శ్రీనివాస్ నాయుడు ఈ విషయాన్ని ధృవీకరించారు.జి.ఎస్. రావు అంతిమ సంస్కారాలకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ప్రజల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని శనివారం సాయంత్రం 6:30 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్, అవంతి నగర్‌లో గల వారి నివాసంలో ఉంచుతారు. అనంతరం, ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు తూర్పు గోదావరి జిల్లాలోని నిడదవోలు పట్టణంలో ప్రజల సందర్శన కోసం అందుబాటులో ఉంచుతారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు తాళ్లపూడి మండలం పెద్దేవంలోని ఆయన స్వగ్రామంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజకీయ దిగ్గజం మరణంతో కొవ్వూరు, నిడదవోలు ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# చాగల్లులో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం రికార్డు స్థాయి వ్యాపారంతో దూసుకుపోతున్న బ్యాంకింగ్ వ్యవస్థ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తూర్పు గోదావరి జిల్లా చాగల్లు మండలం వూనగట్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నూతన విశాల భవనాన్ని ఆ బ్యాంకు జనరల్ మేనేజర్ జె. జుమ్మిలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ బ్యాంకు రాష్ట్రవ్యాప్తంగా 1360 శాఖలతో సుమారు 1.30 కోట్ల మంది ఖాతాదారులకు సేవలు అందిస్తోందని, దేశవ్యాప్తంగా ఉన్న 28 గ్రామీణ బ్యాంకుల్లో వ్యాపారపరంగా తమ బ్యాంకు ద్వితీయ స్థానంలో ఉందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 64,672.87 కోట్ల డిపాజిట్లను సేకరించి, రూ. 71,664.51 కోట్ల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. ఇందులో 93 శాతం ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, స్వయం సహాయక సంఘాలు, గృహ నిర్మాణాలు మరియు విద్యా రుణాలకు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు.అలాగే, 2026-27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం నాటికి రూ. 66,262.94 కోట్ల డిపాజిట్లు మరియు రూ. 73,509.58 కోట్ల రుణాలతో మొత్తం రూ. 1,39,772.52 కోట్ల వ్యాపారాన్ని సాధించినట్లు వివరించారు. ఖాతాదారులందరూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు నుండి ఎటువంటి కాల్స్ రావు కాబట్టి వ్యక్తిగత వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. బ్యాంకు సేవలు అత్యంత పారదర్శకంగా ఉంటాయని, ఖాతాదారులకు ఏదైనా అసౌకర్యం కలిగితే నేరుగా సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు రీజినల్ మేనేజర్ ఎం. సంపత్ కుమార్ మాట్లాడుతూ, ఏలూరు రీజియన్ పరిధిలో ప్రస్తుతం 59 శాఖలు ఉండగా, త్వరలోనే మరో నాలుగు శాఖలను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. 2026-27 ఆర్థిక



సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఈ రీజియన్ పరిధిలో రూ. 4,818.55 కోట్ల వ్యాపారం జరిగిందని, అందులో రూ. 1,997.71 కోట్లు డిపాజిట్లుగా సేకరించి, రూ. 2,820.85 కోట్ల రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. ఖాతాదారులకు రుణాలు వేగంగా అందజేసేందుకు ఏలూరులో ప్రత్యేకంగా 'క్రెడిట్ ప్రాసెసింగ్ విభాగం'ను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నావంతు కృషి ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాజమహేంద్రవరంలోని తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన నిర్వహించిన 'జనతా వారిది' కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండలానికి చెందిన పలు గ్రామాల్లో నెలకొన్న ఇబ్బందులపై స్థానిక నేతలు వినతిపత్రాలు అందజేశారు. బిజెపిమండల అధ్యక్షుడుఇందుగుల రామకృష్ణ పామర్తి పవన్ కుమార్ తాళ్లపూడి మండలం వేగేశ్వరపురంలో తీవ్రంగా వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్య, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపై తిరుగుడు మెట్ట గ్రామంలో కొవ్వాడ కాలువ వంతెన నిర్మాణం, సిసి రోడ్ల ఏర్పాటు మరియు ప్రజా రవాణా కోసం బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్సీకి వినతిపత్రం సమర్పించారు. సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా తనవంతు కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్సీ సోము వీర్రాజు హామీ ఇచ్చారు.



# కర్నూల్ లో జెరుషా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ ని పరామర్శించిన ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్

**కర్నూల్ నీలగిరి వార్త**

కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ గారు తీవ్ర కిడ్నీ స్టోన్స్ సమస్యతో అస్వస్థతకు గురయ్యారు. శనివారం అర్ధరాత్రి అనంతరం ఆయనకు ఒక్కసారిగా తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై వెంటనే కర్నూలు ధర్మపేటలోని జెరూసా హాస్పిటల్‌కు తరలించారు.ఆసుపత్రికి చేరుకున్న వెంటనే వైద్యులు అత్యవసర పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో కిడ్నీలో రాళ్లు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తున్నట్లు గుర్తించిన వైద్య బృందం ఆలస్యం చేయకుండా శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించింది .అనంతరం అనుభవజ్ఞులైన వైద్యుల బృందం విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు.వైద్యుల సమాచారం ప్రకారం శస్త్రచికిత్స పూర్తిగా విజయవంతమైందని, ప్రస్తుతం దాది పోగు నవీన్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.కొద్ది రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనలు పాటిస్తే పూర్తిగా కోలుకుంటారని వెల్లడించారు.చికిత్స అనంతరం వారి స్వగ్రామానికి చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు.రెండు,మూడు రోజుల తర్వాత చెకప్ నిమిత్తం మరల జేరుసా హాస్పిటల్ కు వెళ్లగా మళ్ళీ అడ్మిట్ కావాలని డాక్టర్ గారు సూచించడంతో మళ్ళీ అడ్మిట్ కావడం జరిగింది.విషయం తెలుసుకున్న ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల ఏపీ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి దివాకర్ ఇరువురు కర్నూల్ లోని జేరుసా హాస్పిటల్ కు చేరుకుని దాదిపోగు నవీన్ గారిని పరామర్శించి, ఆధర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని మీకు అన్ని వేళలా అండగా ఉంటామని వారి కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు దాది పోగు నవీన్ గత కొంతకాలంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ, మాదిగల హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తున్నారాని ఆయన అస్వస్థత వార్త తెలుసుకున్న వెంటనే రాష్ట్రంలోని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సామాజిక సంఘాల ప్రతినిధులు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారనీఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, ఉద్యమానికి దాది పోగు నవీన్ సేవలు ఎంతో అవసరమని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. భగవంతుని కృపతో



ఆయన త్వరలోనే కోలుకుని ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా ముందుకు కోనసాగాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు.దాది పోగు నవీన్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడి, పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నారనీ తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్: 761 కేసుల పరిష్కారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ శనివారం విజయవంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ మరియు ప్రీ-లిటిగేషన్ కేసులను సామరస్యంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ లోక్ అదాలత్ కోసం రెండు ప్రత్యేక బెంచీలను ఏర్పాటు చేశారు. మొదటి బెంచీకి సంస్థ చైర్‌పర్సన్ మరియు 9వ అదనపు జిల్లా జడ్జి ఎం. అనురాధ, న్యాయవాది సభ్యులు కె. నాగేశ్వరరావు వ్యవహరించగా, రెండో బెంచీని రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. నాగలక్ష్మి, న్యాయవాది సభ్యులు కె. మధు శేఖర్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో 53 సివిల్ కేసులు, 104 క్రిమినల్ కేసులతో పాటు ప్రీ-లిటిగేషన్ కేసులు కలిపి మొత్తం 761 వివాదాలు రాజీ మార్గంలో పరిష్కారమయ్యాయి. ఈ కేసుల ద్వారా సుమారు రూ. 3.16 కోట్ల మేర ఆర్థిక సెటిల్మెంట్ జరిగింది. కోర్టుల వెలుపల సామరస్యంగా వివాదాలను పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతుందని, భవిష్యత్తులోనూ ప్రజలు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తులు సూచించారు.




# ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన సదస్సు






**నీలగిరి వార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధు సూదన్ డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జూలై 11 నుంచి 18 వరకు జిల్లా వ్యాప్తంగా జనాభా నియంత్రణ ,మాత శిశు సంరక్షణ ,అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు . బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరములు ఎడం ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని దీనివలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు బాల్య వివాహాలు ప్రోత్సహించరాదని ఆర్థిక అభివృద్ధి ,ఆరోగ్యం, విద్య సమానత్వం బాధ్యత యుతమైన జీవన విధానం చిన్న కుటుంబంతోనే సాధ్యమని తెలిపారు, ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తారు, 2026 సంవత్సరానికి గాను దీని ప్రధాన థీమ్ యువత ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడం నేడు మరియు భవిష్యత్తు కోసం-- తెలంగాణలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ నియంత్రణ ఆరోగ్య సంరక్షణ మరియు సుస్థిర అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి విద్యాసంస్థలు, మరియు స్వచ్ఛంద సంస్థలు, జనాభా నియంత్రణ మరియు వనరుల సద్వినియోగం పై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నాయి .అదే విధంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ13-07-2026 నాడు నిర్వహించబోయే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమమును విజయవంతముగా నిర్వహించాలని సూచించారు కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన వారికి శాలువా మెమొంటోళ్ళతో సన్మానించారు బెస్ట్ ఫ్యామిలీ ప్లానింగ్ సర్జన్ డాక్టర్ దివ్య జి జి హెచ్, డాక్టర్ కేజీయ గైనకాలజిస్ట్, డాక్టర్ రోహిణి భూపాల్ పల్లి, శ్రీలత ఏఎన్ఎం మొగుళ్లపల్లి, రాజశ్రీ ఆశ పొట్లపల్లి విలేజ్ ,మధుమిత వైఫ్ ఆఫ్ సంతోష్ రాజీవ్ కాలనీ భూపాల్ పల్లి ఒక బిడ్డ కలిగి ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించు కున్నారు , ఈ కార్యక్రమంలో పి ఓ లు డాక్టర్ శ్రీదేవి సందీప్ డెమో కె శ్రీదేవి ఏ ఎం ఓ సుధాకర్, సూపర్వైజర్ లు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు ,ఆశాలు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణ ప్రక్రియను పరిశీలించిన.

## రాష్ట్ర బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 41వ డివిజన్ పరిధిలోని 196, 197 పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియను రాష్ట్ర బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పరిశీలించారు.డివిజన్ అధ్యక్షుడు కర్నె వాసుదేవ్ ఆధ్వర్యంలో, బూత్ అధ్యక్షులు పోలిపాక జనార్ధన్, మైదం సుదర్శన్ సమన్వయంతో, బీఎల్ఏలు బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు, బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే మరణించిన వారి పేర్లు, అనర్హులు నకిలీ ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కర్నె రవీందర్, మంద బాబురావు, మిట్టపల్లి కపిల్, షేర్ల అనిల్, బైరి నాగరాజు, కందిమల్ల మహేష్, దీన్ దయాల్, సాంబరాజు, బక్కి రంజిత్, ఆరే కార్తీక్, గోపి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి పరమాపదించిన రోజు సందర్భంగా.

## వరంగల్ అయ్యప్ప స్వామి పొలా ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

డాక్టర్ ఎస్ చంద్రమౌళి గురుస్వామి తిరుపతి వాస్తవ్యులు 22-6-2026 రోజున పరమాపదించిన సందర్భంగా శనివారం కరుణ శ్రీ నర్సింగ్ హోమ్ వద్ద వరంగల్ అయ్యప్ప గురు స్వామి పోలా ఉమా మహేశ్వర్ గురుస్వామి వారి ఆత్మ శాంతి నిమిత్తం సుమారు వెయ్యి మందికి మహా అన్నప్రసాద వితరణ మరియు పండ్ల పంపిణి జపించినారు ఉమామహేశ్వర్ గురుస్వామి మాట్లాడుతూ చంద్రమౌళి గురుస్వామి తెలుగు రాష్ట్రాలలో అనేక అయ్యప్ప స్వామి దేవాలయలు ప్రతిష్టలు చేయించారని అయ్యప్ప మాస పత్రిక నడుపుతూ ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉన్నారని చంద్రమౌళి గురు స్వామి వరంగల్ కు ఎన్నో పర్యాయాలు వచ్చారని వారు తిరుపతి వాస్తవ్యులు తిరుపతి పట్టణంలో అష్టాదశ ధర్మశాస్త్ర దేవాలయ సముదాయము నిర్మించరని మా అయ్యప్పలందరికీ మార్గదర్శకులని వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమానికి పోలా ధనుంజయ డాక్టర్ రామచంద్ర ధరక్,డాక్టర్ శామ్యూల్, డాక్టర్ నరహరి,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు, శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ ఇరుకుల్ల రమేష్, యిరుకుల్ల నాగేశ్వరరావు, మాడిశెట్టి వంశీకృష్ణ, పుల్లూరు ఫణికృష్ణ ,నాగార్జున పటేల్ ,అమర్,నీల రాజన్న, వల్లబోజు రమేష్ , వీరచారీ, రామ్మూర్తి , నాటేష్, సందీప్, రాజేష్, శ్రీధర్, హర్షద్ , అనేకమంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు





# ట్రై సిటీలో కరోనా నుండి వివిధ స్టేషన్లో వివిధ కారణాలతో జప్తు చేయబడిన ద్విచక్ర వాహనాలను.

## వాటికి సంబంధించిన పత్రాలను సమర్పించి వాహనాల నుంచి తీసుకెళ్లాలని.

### కె.సుజాత ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరంగల్ పోలీస్ స్టేషన్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాజీపేట, వరంగల్ హన్మకొండ పట్టణ ప్రాంత ప్రజలకు వరంగల్ ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి!వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు కరోనా నుండి వివిధ కారణాలతో జప్తు చేయబడినటువంటి ద్విచక్ర వాహనదారుల యజమానులకు తెలియజేయునది ఏమనగా! మీ యొక్క ద్విచక్ర వాహనాలు ఏదైనా చిన్న చిన్న కారణాలతో జప్తు చేసి పోలీస్ స్టేషన్ నందు ఉంచిన యెడల, అట్టి వాహనాలకు సంబంధించిన సరియైన పత్రాలు చూపించి తీసుకొని వెళ్ళగలరని తెలియ జేయుచున్నాము. ఒకవేళ డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని పెండింగ్ చలాన్లు వంటి కేసులు పెండింగ్ లో ఉన్నట్లయితే అట్టి



కేసులను త్వరితగతిన పరిష్కరించుకొని మీ యొక్క వాహనాలను తీసుకోనివెళ్లగలరని తెలియజేయుచున్నాము.కావున వరంగల్ ట్రై సిటీస్ పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకొని , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నామనీ కోడూరి సుజాత ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తెలియజేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లిస్తూ.

## ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టకపోతే మరో ఉద్యమం తప్పదు .

### బీసీ హక్కుల సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాలు ప్రజాసంఘాల ఉద్ఘటన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాష్ట్రంలో విద్యార్థుల తరపున ప్రైవేటు కళాశాలలకు చెల్లించవలసిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించని ఎడల బషీర్బాగ్ తరహాలో విద్యార్థులతో కలిసి మరోఉద్యమం వస్తుందని వామపక్షాలు ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. వరంగల్ శివనగర్ తమ్మెర భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ సీపీఎం ఎం సి పి ఐ యు ఎం ఎల్ పార్టీల నేతలు తెలంగాణ రైతు సంఘం ఏఐటియుసి ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ తెలంగాణ రజక సంఘం పాల్గొన్నాయి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్ రాములు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించకుండా గత ప్రభుత్వ లాగానే విద్యార్థుల ఎడల పక్షపాత వైఖరితో వ్యవహరిస్తుందన్నారు కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెడితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం విద్యా శాఖకు మంత్రిని కూడా నియమించలేదన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలవారీగా నైనా చెల్లిస్తూ విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడవలసింది పోయి జీవో నెంబర్ 9 తెచ్చి విద్యార్థుల జీవితాలతో చలగాటాలు ఆడుతున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శులు షేక్ బాష్మియా పనాస ప్రసాద్ లు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజులు అటు ప్రభుత్వము చెల్లించక ఇటు విద్యార్థులు చెల్లించక ప్రైవేటు కళాశాలలో ఎలా మనుగడ సాధిస్తాయని ప్రశ్నించారు. ప్రైవేటు కళాశాలలు విద్యార్థులను ఫీజులు అడగకూడదని జీవో నెంబర్ 9 తెస్తే ఆ జీవో మీద ప్రైవేట్ కళాశాలలు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చాయన్నారు మళ్లీ ప్రభుత్వం స్టే వికెట్ పిటిషన్ వేసి జులై 31 వరకు కొంత ఆగస్టు 15 వరకు మరికొంత విడుదలుగా విధులు కేటాయిస్తామని హైకోర్టుకు హామీ ఇవ్వడం వినడానికి బాగానే ఉంది కానీ ఇది అమలు జరగకపోతే ప్రైవేట్ కళాశాల యాజమాన్యం కచ్చితంగా విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేస్తాయన్నారు. వేలు లక్షల రూపాయలు చెల్లించలేని ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎం సి పి ఐ యు నగర కార్యదర్శి మాలోత్ సాగర్ మాట్లాడుతూ దేశంలో ప్రైవేట్ విద్య మీద 13 లక్షల కోట్ల వ్యాపారం



నడుస్తుందన్నారు ఇది భారతదేశ ప్రభుత్వ బడ్జెట్లో సగానికి మించి ఉందన్నారు అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో కూడా విద్యను ప్రభుత్వమే అందిస్తుండగా హిందూ మతం పేరుతో పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల పిల్లలకు విద్యను అందించకుండా కుట్ర చేస్తున్నాయన్నారు .సిపిఎం జిల్లా నాయకులు దుర్గయ్య ఎంఎల్ నాయకులు ఏ యాదగిరి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ సర్కార్ విద్యను చంపే కుట్రను చేస్తుందన్నారు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా శరత్ సుధీర్లు మాట్లాడుతూ ప్రభుత్వ టీచర్లకు ప్రైవేటు విద్యాసంస్థలలో శిక్షణ ఇస్తున్నదనీ దీన్నిబట్టి ప్రభుత్వ విద్యారంగం మీద ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు ఏఐటీయూసీ రైతు సంఘం నేతలు గన్నార రమేష్ సోమిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో అడ్మిషన్ డొనేషన్ యూనిఫామ్ నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాల పేర్లతో పిల్లల తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు ఒకటి నుండి పదవ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఒకే యూనిఫామ్ ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వమే ప్రైవేటు పాఠశాల ద్వారా విద్యార్థులకు అందించాలన్నారు నోట్బుక్స్ పాఠ్యపుస్తకాలు ఉచితంగా సరఫరా చేయాలన్నారు లేనియెడల ఆగస్టు 15 తర్వాత నుంచి వరంగల్ కేంద్రం నుండే మరో ఉద్యమానికి అన్ని తరగతుల ప్రజలను సన్నద్ధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు ఈ సమావేశంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి మేకల రవి బొడ్డుపల్లి సాయిలు దామెర కృష్ణ శైలజ యాకూబ్ పాషా జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ చౌరస్తాలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు.

## -సాధారణ కార్యకర్త నుండి కేంద్ర మంత్రిగా బండి సంజయ్ ఎదుగుదల ఆదర్శనీయం.

### మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో బండి సంజయ్ బర్త్‌డే వేడుకలు-

### కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేసిన బీజేపీ నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను వరంగల్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించాయి. శివనగర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, రాష్ట్ర నాయకులు గందే నవీన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ గారు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం స్థానికులకు, ప్రజలకు మిఠాయిలు, పండ్లను పంపిణీ చేశారు.బండి సంజయ్ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రిగా ఆయన ఎదుగుదల ఆదర్శనీయం.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి నాయకులు బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం, ఆయన పడిన శ్రమను కొనియాడారు. ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుండి తన నిరంతర కృషి, పట్టుదల, ప్రజా పోరాటాల ద్వారా ఈరోజు జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఎదిగిన ఆయన ప్రస్థానం ప్రతి ఒక్క కార్యకర్తకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన అలుపెరగని శ్రమ, ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ మరువలేవని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ



కార్యక్రమంలో తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా నాయకులు గడల కుమార్, బైరి నాగరాజు, కనుకుంట్ల రంజిత్ కుమార్, ఫైర్ద ఆనంద్, అంకాల జనార్ధన్, బైరి శ్యాంసుందర్, నోముల రతన్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మదాసు రాజు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎర్రగోళ్ల భరత్ వీర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు టేకుమట్ల రేణుక, మడిపెల్లి నాగరాజు, మండల అధ్యక్షులు విప్ప సుధాకర్, బండి సుజాత, వైట్ల గణేష్, బొడకుంట్ల శివ, సుమన్, పిట్టల వెంకన్న మెంగని నరేష్, శ్రీనాథ్, శ్రీధర్, అశోక్, అమర్, సుర శ్రీను, కృష్ణ, వీరన్న, సుంచు కేశవ్, రాజ్ కుమార్, ముత్తినేని శ్రీను, జన్ను ప్రభాకర్, మామిడాల సతీష్ మరియు బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన.

## మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వారాజ్ సారయ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్వగృహంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 45 మంది లబ్ధిదారులకు 25 లక్షల మొత్తాన్ని ఆర్థిక సహాయం కింద చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్ కూడా హాజరైనారు.

ఈ సందర్భంగా శ్రీ సారయ్య మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనై ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి అందించే ఆర్థిక సహాయం గొప్ప వరదాయని అని, ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా బాగుంటేనే అన్ని బాగుంటాయని అందుకే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో చేపట్టిన వెంటనే ఆరోగ్యశ్రీ పథకం కింద పేద ప్రజలకు పది లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యం అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ మెంబర్



నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష,.- శ్రమా న్, తత్తరీ లక్ష్మణ్,జన్ను ఆరోహన్, ధూపం సంపత్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, యూత్ కాంగ్రెస్ తూర్పు నియోజకవర్గం అధ్యక్షుడు సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, ఎన్ ఎస్ యు ఐ మాజీ నగర అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళి గౌడ్, కుర తోట సదానందం, ఎల్ శ్రీనివాస్,మురళి గౌడ్, గిరి గిరి పుష్ప, కాశెట్టి వేణు, బోలుగొడ్డు శ్రీనివాస్, రాముల బాబు, బైరబోయిన చంద్ర మౌళి, బిట్ల రవి, బత్తిని లింగయ్య, మార్త ఆంజనేయులు,గుండేటి సతీష్. యూత్ కాంగ్రెస్ నాయకుడు వరుణ్ గౌడ్ డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్, బత్తుల వినోద్, ఇనుగాల బాబు, ఈటల ఉమేందర్, యాదగిరి, బండ్ల సురేందర్, ఇంతియాజ్ తూర్పు నియోజకవర్గం లోనీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రంగల్ ప్రసిద్ధ శ్రీ భద్రకాళి దేవాలయంలో. ఈనెల 15 నుండి 29 వరకు శాఖంబరి నవరాత్రి ఉత్సవాలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఓరుగల్లు ఇలవేల్పు దైవం చారిత్రక ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో శ్రీ శాఖంబరి నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుంచి 29 వరకు వైభవంగా ప్రారంభం కానున్నట్లు ఆలయ ఈవో రామాల సునీత, దేవాలయం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం శాఖంబరి నవరాత్రి ఉత్సవాలకు భక్తులకోసం అన్ని ఏర్పాట్లు చేసామని ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ సందర్భంగా శాఖంబరి నవరాత్రి మహోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల సమగ్ర అభివృద్ధే సర్పంచుల ప్రధాన లక్ష్యం.





**సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి.**

**సర్పంచులు పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న.**

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం గీసుగొండ మండలం గంగాదేవి పల్లి గ్రామంలోని ట్రైనింగ్ సెంటర్ మీటింగ్ హాల్ యందు గ్రామపంచాయతీ- సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సర్పంచులు పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సర్పంచులు గ్రామ ప్రజల యొక్క సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రాథమిక బాధ్యత అన్నారు. 5 సంవత్సరాల పదవీకాలంలో గ్రామాన్ని అభివృద్ధి చేసి, ప్రజల విశ్వాసం-- మన్ననలు పొందడమే ప్రతి సర్పంచ్ లక్ష్యం కావాలి అన్నారు. గంగదేవి పల్లి మాజీ సర్పంచ్ కి శే కూసం రాజమౌళి ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు సర్పంచులు గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకొని సరైన ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాలను ముందుకు తీసుకు వెళ్ళాలి అన్నారు. ప్రజలకు అత్యవసరమైన పనులను మొదటి ప్రాధాన్యతగా గుర్తించాలని, అలాగే ఆరోగ్యపరమైన చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురిసేఅవకాశం ఉన్నందున రైతులు వర్షాభావ పంటలు తక్కువ నీటితో సాగు చేసే పంటలు వేసే విధంగా గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామం అభివృద్ధి చెందింది అంటే దేశం అభివృద్ధి చేసినట్లేనని తెలిపారు. పంటల మార్పిడి, సేంద్రియ వినియోగం పెంచాలని కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, ఆరోగ్యం, పచ్చదనం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికలు ఏర్పాటు చేయాలన్నారు అనంతరం జలసిరి ప్రతిజ్ఞా చేశారు.

## గుండెపోటుతో మృతి చెందిన మెరుగు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన మెరుగు శ్రీనివాస్ (45) అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడం శుక్రవారం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపగా బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. మృతునికి ముగ్గురు ఆడపిల్లలు ఉండగా వారు అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు, గ్రామ సర్పంచ్ అరవింద్, ఉప సర్పంచ్ బిట్ల బాబు, ఫ్యాక్స్ డైరెక్టర్ జలగం సాయి కిరణ్, వార్డ్ మెంబర్ భానుచందర్, తాళ్లపల్లి సతీష్ గౌడ్, దుడ్డేటి రాములు, మత్తయ్య, నందగిరి అశోక్ గౌడ్, తాళ్లపల్లి ప్రశాంత్ గౌడ్, మామిళ్ల రవి, చొక్కారావు, సంపత్ రావు, పరశురాముల యాదవ్, బాల్ చంద్రరావు, పెద్ది విష్ణు, సుధమల్ల రజనీకాంత్, వేణు మాధవరావు, బొడ్డు సంజీవ్, మెరుగు దేవరాజ్, జలగం సాయికృష్ణ, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్ లు మల్లేశం, శరత్, నాగరాజు సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, వంశీ కృష్ణ, కెంద గంగాధర్, ప్రవీణ్, శివతేజ, అన్వేష్, తదితరులు ఉన్నారు.

## “సర్” ప్రక్రియ సంపూర్ణంకై పారదర్శతకై గడువు పెంచాలని ఎన్నికల సంఘానికి బీసీ సాధికారిత సంఘం విజ్ఞప్తి!

**ఓటర్ల జాబితాలో ఒక్క ఓటు మిస్ కాకుండా బీసీ సంఘాలు అప్రమత్తంగా ఉండి నిరక్షరాస్యుల,డోర్ లాక్ ఓట్లు కోల్పోకుండ శ్రమించాలి!**

**పొలాస నరేందర్ ఇంచార్జ్**

**ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారితసంఘం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ ఇంటింటికి బీఎల్ఓలు మరియు వివిధ రాజకీయ పార్టీల పరంగా బీఎల్ఏలు సమిష్టిగా సమన్వయంతో ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తూ,వాటిని నింపిన పిదప తిరిగి తీసుకుంటున్నారని జూన్ 25 న ప్రారంభించిన “సర్” ప్రక్రియ జులై 24 వరకు ముగిస్తుందని ఎన్నికల సంఘం పదే పదే ప్రకటించు చుండేనని పొలాస నరేందర్ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతున్నారు .బీఎల్ఓలు మరియు బీఎల్ఏలుఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వడానికి వచ్చిన సమయం,ఇచ్చిన ఫారాలు తీసుకొనడానికి వచ్చే సమయం తెలియక ఉద్యోగరీత్యా, వ్యాపారరిత్య, వ్యవసాయరిత్య ,ప్రయాణాల వల్ల అలాగే వృధ్యాప్యంతో,అనారోగ్యంతో ఆసుపత్రుల పనులపై,ఇతరత్ర పనులపై వెళ్లడంతో డోర్ లాక్ ఉండడం,మరికొందరు వలస కార్మికులు బ్రతుకు తెరువుకై దూర ప్రాంతాలకు వెళ్ళడం వల్ల వారు అందుబాటులో లేకపోవడంతో వారి ఓట్లు తప్పి తప్పిపోయే ప్రమాధం ఎక్కువగా ఉన్నందున “సర్”ప్రక్రియ గడువును మరింత పెంచాలని రాష్ట్ర,కేంద్ర ఎన్నికల సంఘాన్ని తెలంగాణ బీసీ సాధికారిత సంఘం పక్షాన ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్ కోరారు. అంతే కాకుండ అట్టడుగు బడుగు బలహీనవర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల్లో చాల వరకు నిరక్షరాస్యులు ఉండడంతో వారికి సక్రమంగా ఫారాలు నింపరాక,నింపే వారు అందుబాటులో లేక,కొంత వరకు సమాచారం తేలిక ఓటు హక్కు కొల్పోవచ్చుని, ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టుచున్న “సర్”



ప్రక్రియ విజయవంతముకై,సంపూర్ణతకై,పారదర్శకతకై,పటిస్టవంతంకై మరింత గడువు పెంచాల్సిందేనని ఎన్నికల సంఘానికి పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.




## సుడా చైర్మన్ రేస్ లో అసంపల్లి శ్రీనివాస్ (వాసు)



శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పదవి కాలం ముగియడంతో ఆ పీఠాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తూనే ఉన్నారు . కరీంనగర్ సుడా చైర్మన్ పదవి దక్కించుకునేందుకు శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరోసారి తనకు పదవి ప్రయత్నాలు చేస్తున్నారు .వీరితోపాటు సీనియర్ కాంగ్రెస్ నేత , ఆసంపల్లి లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ , మంత్రి శ్రీధర్ బాబు అనుచరుడు ఆసంపల్లి శ్రీనివాస్(వాసు) సుడా చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం . అలాగే ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కూడా తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు .అయితే సుడా చైర్మన్ గా పనిచేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి తిరిగి పదవి కట్టబెట్టద్దని కొత్తవారికి అవకాశం కల్పించాలని పలురు కాంగ్రెసచరులు ఉన్నారు . అసంపల్లి శ్రీనివాస్ కు పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి .గత పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి కాంగ్రెస్ టికెట్ ఆశించినప్పటికీ వివిధ సామాజిక సమీకరణల కారణంగా శ్రీనివాస్ కు టికెట్ నివాస్ కొనసాగుతున్నారు . గత పార్లమెంటు , అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల విజయం కోసం ఆసంపల్లి శ్రీనివాస్ తీవ్రంగా కృషి చేశారు . ఆసంపల్లి లక్ష్మీ ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేశారు . అసంపల్లి శ్రీనివాస్ కు సీఎం రేవంత్ రెడ్డి తోపాటు ఢిల్లీ పెద్దల ఆశీస్సులు ఉన్నట్లు సమాచారం. అందరి ఆశీస్సులతో తనకు శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవి దక్కుతుందని ధీమాతో అసంపల్లి శ్రీనివాస్ ఉన్నారు .

# ఒక్క మొక్క -- వందల ప్రాణాలకు ఆక్సిజన్

## పర్యావరణ పరిరక్షణలో తండ్రీ--కూతుళ్ల సేవలు అభినందనీయం.

**కమాన్ పూర్‌నీలగిరి వార్త: జూలై 11.**

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పదవ వార్డు సభ్యురాలు గౌడ వైష్ణవి ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని సెంటినరీకాలనీ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పన్నూర్ పదవ వార్డుతో పాటు సెంటినరీ కాలనీ మార్కెట్ -- క్వార్టర్స్ మధ్య ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్,ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ ,లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్యం ఎన్నో సంవత్సరాలుగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో విశేష సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయన సేవా స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా వారి కూతురు పదవ వార్డు సభ్యురాలు గౌడ వైష్ణవి కూడా వారి బాటలో యువ ప్రజాప్రతినిధిగా హరితహారం కార్యక్రమాన్ని ముందుండి విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల్లో పర్యావరణంపై చైతన్యం కల్పిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆమెను ఇతర ప్రజాప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మున్ని రఘుపతి, ప్రశాంత్ అరుణ, మరియు హేమలత,రమేష్, మమత, హారిక, నాగలక్ష్మి, వెంకట్, లక్ష్మి, రఘుపతి, ప్రశాంత్, దూస శ్రీనివాస్, మోసం రమేష్, రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు,కాలనీ వాసులు పాల్గొని మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# షానగర్ గ్రామంలో పండగల సర్ ఓటర్:

**రామడుగునీలగిరి వార్త:**

రామడుగు మండలం షానగర్ గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ గణన నిర్వహణ కార్యక్రమం వాడవాడలా ఒక్కపండగల ఓటర్లు తమ పూర్తి వివరాలతో గణన పామ్ (బిఎల్ఓ) అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గునుకొండ శైలజ ఉప సర్పంచ్ చిరుత అంజయ్య మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్ సైన్ల నర్సింగం పంచాయతీ కార్యదర్శి పొన్నం మధుసూదన్ జిపిఓ మహేష్ బాపు దేవ్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొత్త అనిల్ చిరుత ఎల్లయ్య మామిడిశెట్టి అనిల్ లక్ష్మయ్య అంజయ్య సైన్ల నర్సింగ్ కొత్త శేఖర్ సైన్ల రామచంద్రం కొత్త అనిల్ కొత్త శేఖర్ సైన్ల వెంకటేష్ చెట్టి కృష్ణాకర్ బిఎల్వో లు చెట్టిలత లలిత సుజాత రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి

## - మున్సిపల్ కౌన్సిలర్ ఈర్ల స్వరూప-సురేందర్

**పెద్దపల్లి ప్రతినిధి,నీలగిరి వార్త:**

పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్నది. ఇందులో భాగంగా 7వ వార్డులో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియను అధికారులు, ప్రజాప్రతినిధులు వేగవంతం చేశారు.7వ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప-సురేందర్ గత వారం రోజులుగా బూత్ స్థాయి అధికారులతో కలిసి వార్డులో ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. ఓట రు జాబితాలో కొత్తగా పేర్ల నమోదు, చిరునామా మార్పులు, అభ్యంతరాల తొలగింపుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. దరఖాస్తు ఫారమ్‌లను నింపడంలో ప్రజలకు సిబ్బంది ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు. ఈ ప్రత్యేక నమోదు ప్రక్రియను పర్యవేక్షిం చేందుకు శనివారం పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ రాజయ్య 7వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భం గా కౌన్సిలర్ ఈర్ల స్వరూప వారిని శాలువాతో సత్కరిం చారు. అనంతరం అధికారుల తో కలిసి ఆమె ఇంటింటికీ తిరుగుతూ,ఓటరు నమోదు ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొం టున్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ స్వరూప మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు అత్యంత కీలకమైనది.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026లో భాగంగా ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి పౌరుడు తమ వివరాలను నమోదు చేసుకుని బాధ్యతాయుత మైన పౌరులుగా మారాలని పిలుపునిచ్చారు.ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించడా నికి ఈ నెల 24 వరకు గడువు ఉన్నట్లు ఆమె తెలిపా రు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు రజిత, ఉమారా ణి, వార్డు ఆఫీసర్ అశ్విత, వార్డు నాయకులు కట్ల అన్వేష్,అనాజ్, ఈశ్వర్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నకు అండగా రైతు భరోసా... జిల్లాలో రూ.318.42 కోట్ల నిధుల జమ

## 1.78 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా

## రైతు భరోసా నిధులను ఇతర బకాయిలకు సర్దుబాటు చేయొద్దు: బ్యాంకులకు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశం

**నీలగిరి వార్త:**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చ డంతో పాటు రైతులకు సాగు పెట్టుబడికి అవసరమైన ఆర్థిక తోడ్పాటును సకాలంలో అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద జిల్లాలో అర్హులైన రైతులందరి బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. రైతులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సాగు పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం విడతల వారీగా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం 1,78,828భుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలంతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతు భరో కల్పన తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోరు రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో జమయ్యే నిధులను బ్యాంకులు ఎట్టి పరిస్థితుల్లోనూ రుణ బకాయిలు, సేవా ఛార్జీలు లేదా ఇతర బకాయిల పేరుతో నిలుపుదల చేయడం, డెబిట్ చేయడం లేదా సర్దుబాటు చేయరాదని జిల్లా కలెక్టర్ అంకిత్



బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతుల సాగు పెట్టుబడి కోసం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పూర్తి మొత్తంలో రైతుల వినియోగానికి అందుబాటులో ఉండేలా అన్ని బ్యాంకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు భరోసా నిధులపై ఎలాంటి అనధికారిక కోతలు విధించకుండా ప్రభుత్వం జమ చేసిన మొత్తాన్ని రైతులకు పూర్తిగా అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 1000 నోట్‌బుక్కుల పంపిణీ

**నీలగిరి వార్త:.**

పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం కల్వచర్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సికింద్రాబాద్ చిలుకలగూడలోని కట్ట మైసమ్మ--పోచమ్మ దేవాలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి తిరుమలాచార్యులు తమ తండ్రి, సోదరుల జ్ఞాపకార్థం 1000 నోట్‌బుక్కులను పంపిణీ చేశారు.మారుతీనగర్, కల్వచర్లకు చెందిన కీ॥శే॥ సౌమిత్రి నారాయణాచార్యులు గారి స్మారకార్థంగా ఆయన కుమారుడు సౌమిత్రి తిరుమలా చార్యులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కీ॥శే॥ నారాయణాచార్యులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ పొందారు. ఆయన ప్రముఖ పంచాంగ, వాస్తు పండితులుగా కూడా గుర్తింపు పొందారు.సొంత గ్రామంపై ఉన్న మమకారంతో గ్రామానికి వచ్చిన తిరుమలాచార్యులు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, అత్యధిక మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. మారుతీనగర్‌కు చెందిన చావ సిద్ధూ--శ్రీనివాస్ ద్వారా విద్యార్థులకు నోట్‌బుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 500 లాంగ్ నోట్‌బుక్కులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 500 క్రౌన్ సైజు నోట్‌బుక్కులు, మొత్తం 1000 నోట్‌బుక్కులు (సుమారు రూ.40 వేల విలువైనవి) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి దేవళ్ళ వనజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు కుంట వెంకటేశం, గుండేటి సత్యనారాయణ, రమాదేవి, సత్యవతి, మల్లారం శంకర్, ఆడెపు రవి, జి. దేవేందర్,




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని నియమించాలి.

**కమాన్ పూర్ నీలగిరి వార్త: జూలై 11.**



దామెర దేవయ్య వార్డు సభ్యుడు గుండారం

కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంటనే సిబ్బందిని నియమించాలి అని పలువురు కోరుతున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొత్తం 26 మంది ఉద్యోగులు ఉండాల్సి ఉండగా కేవలం 18 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు ఇందులో కొందరు రామగుండం జి జి హెచ్ కు డిప్టేషన్ కు వెళ్లారు. ప్రస్తుతం ఆరోగ్య కేంద్రంలో ఏపీఎమ్ఓ ఒకటి, ఎం పి హెచ్ ఎస్ (ఎం ) రెండు, సీనియర్ అసిస్టెంట్ ఒకటి, ఫార్మసిస్ట్ ఒకటి, ఎం పి హెచ్ (ఎఫ్) ఒకటి కాంటింగ్ జెంట్ వర్కర్ రెగ్యులర్ 1. ఈ స్థానాలు ఖాళీ ఉన్నాయి. 26మందికి గాను కేవలం 18 మంది మాత్రమే ఉన్నారు. ఒక్కోసారి వారు సెలవు పెడితే ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందికరంగా మారడం జరుగుతుంది. అలాగే నిత్యం ఆసుపత్రికి వందలాదిమంది పేషెంట్లు రావడం జరుగుతుంది. వైద్యులను మరియు సిబ్బందిని పెంచి 100 పడకల ఆసుపత్రిగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.వంద పడకల ఆసుపత్రిగా మార్చాలి. దామెర దేవయ్య వార్డు సభ్యుడు. గుండారం. కమాన్ పూర్ మండల కేంద్రంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని గుండారం వార్డు సభ్యుడు దామెర దేవయ్య ప్రభుత్వాన్ని కోరారు. వైద్య పరీక్షల కోసం ఇక్కడికి చుట్టుపక్కల గ్రామాలైన గుండారం ,జూలపల్లి, పేరా పల్లి, రొంపి కుంట, నాగారం, లింగాల ,రాజాపూర్, తోపాటు సెంటినరీ కాలనీ కలవచర్ల గ్రామాల నుండి సైతం రోగులు రావడం జరుగుతుందని వెంటనే వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించాలని ఆయన కోరారు.




కమాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.

# అక్రమ నిర్మాణాలు ఫుల్... ప్రభుత్వ ఆదాయం నిల్ ...!

- ప్రశాంత్ నగర్ అడ్డాగా అక్రమ నిర్మాణాల జోరు
- కనీస అనుమతులు లేకుండానే పారిశ్రామిక వాడల్లో భారీ అంతస్తుల నిర్మాణం
- మొద్దు నిద్రలో టౌన్ ప్లానింగ్ అధికారులు
- భారీ ముడుపుల వలనే అటువైపు కన్నెత్తి చూడని అధికారులు
- ప్రభుత్వ ఆదాయం కంటే సొంత ఆదాయం పైనే దృష్టి పెట్టిన అధికారులు

**కూకట్పల్లి ,నీలగిరి వార్త: :**

కూకట్పల్లి జోన్ పరిధిలోని మూసాపేట సర్కిల్, ప్రశాంత్ నగర్ డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పారిశ్రామిక ప్రాంతంలో సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే భారీ అంతస్తుల భవనాల నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ, సిఎంసి ( జవీజ ) టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.నిబంధనల ప్రకారం పారిశ్రామిక ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టాలంటే సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరి. అయితే ప్రశాంత్ నగర్‌లో సుమారు 800 గజాల స్థలంలో భారీ భవనం నిర్మాణం జరుగుతోందని, దీనికి అవసరమైన అనుమతులు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నా ఇప్పటివరకు అధికారులు తనిఖీలు చేపట్టకపోవడం, ఎలాంటి నోటీసులు జారీ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.రోడ్డు పక్కన చిన్నపాటి ఆక్రమణలు, బడ్డీలు, దేరాలపై వెంటనే చర్యలు తీసుకునే అధికారులు, కోట్ల రూపాయల విలువైన భారీ నిర్మాణం విషయంలో మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారంలో కొందరు అధికారులు అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.ప్రశాంత్ నగర్ పారిశ్రామిక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై ఆరోపణలు.సుమారు 800 గజాల్లో భారీ బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగుతున్నట్లు స్థానికుల వాదన. నిర్మాణానికి అవసరమైన అనుమతులపై అధికారిక స్పష్టత లేకపోవడం.టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు.ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తేవాలని స్థానికుల డిమాండ్. ప్రశాంత్ నగర్‌లో కొనసాగుతున్న ఈ నిర్మాణంపై ఉన్నతాధి కారులు వెంటనే విచారణ జరిపి, నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని వెల్లడించడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భూ రీ-సర్వే, సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి అదనపు కలెక్టర్ వి.విక్టర్, ఆర్ డి ఓ. ఎన్.వై. గిరి, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయిన ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని తెలిపినారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, లీగల్ సమస్యలను పరిష్కరించి నాము.దరఖాస్తుల తిరస్కరణలకు గల కారణాలను తెలియజేయాలని, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం, ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.రీ-సర్వేకు



అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని, అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు.ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు.పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని...

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఘనంగా అవగాహన ర్యాలీ

**కుటుంబ నియంత్రణతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం: జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జె. వెంకటి.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని, కామారెడ్డి జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, సిరిసిల్ల రోడ్డులోని రైల్వే స్టేషన్ మీదుగా తిరిగి ఆసుపత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. జె. వెంకటి ముఖ్య అతిథిగా హాజరై, ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రగతికి జనాభా నియంత్రణ మరియు కుటుంబ నియంత్రణ ఎంతో కీలకమని అన్నారు. ప్రతి దంపతులు బాధ్యతాయుతంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించడం ద్వారా తల్లి-శిశు ఆరోగ్యాన్ని కాపాడవచ్చని సూచించారు. చిన్న కుటుంబమే ఆరోగ్యకరమైన, ఆర్థికంగా బలమైన సమాజానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. ర్యాలీలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ప్రజల్లో చైతన్యం నింపేలా నినాదాలు చేశారు. ముఖ్యంగా, "చిన్న కుటుంబం - సంతోషకరమైన కుటుంబం", "జనాభా నియంత్రణ - దేశాభివృద్ధికి బలమైన పునాది", "ఇద్దరే పిల్లలు - ఇంటికి వెలుగు" వంటి నినాదాలతో పట్టణంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.రాజు, డా. వెంకటస్వామి, జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు వేణుగోపాల్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి చెలపతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠాగూర్, డిపీఓ పద్మజ, స్టాటిస్టికల్ ఆఫీసర్ సలమ్మ, ప్రొజెక్షనిస్ట్ విట్టల్ రావు, నయీం, జనాభాయ్, డి పి హెచ్ ఎన్ ఓ సుధాకర్, రమేష్, శ్యామల, నవీన్, రవీందర్ తదితర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులను పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇల్చిపూర్ రోడ్డులో ఓల్డ్ ఎస్పిఆర్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులు, దైనందిన జీవనం, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వృద్ధుల యోగక్షేమాలను తెలుసుకుంటూ వారికి ధైర్యం చెప్పిన గడ్డం ఇందుప్రియ, సమాజంలో పెద్దలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా ప్రభుత్వం మరింత ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి, వారి ఆరోగ్యం బాగుండాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.





# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు:

**కేక్ కటింగ్ , స్వీట్ల పంపిణీ, ప్రత్యేక పూజలు ,**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

బిజెపి శ్రేణులకేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం రోజున కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ఎంతో ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాల్లో కేక్ కటింగ్ వేడుకలతో పాటు, అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు.
కరీంనగర్ పట్టణం నార్త్ జోన్‌లి : కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ ఆధ్వర్యంలో స్థానికంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో చిగురి రవీంద్ర, కొమ్మెర రవీంద్ర రెడ్డి, పైడి ప్రసాద్, నేదునూరి అనిల్, వినయ్, నిఖిల్, కరుణాకర్, యుగేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు. గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఉత్సాహంగా కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఏలేటి చంద్రారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మచ్చ బాలరాజు,మండల ప్రధాన కార్యదర్శులు పుల్లెల రాము,బొమ్మాడి సురేందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు గాలిపెల్లి శంకర్, కార్యదర్శి చెక్కిళ్ల చంద్రయ్య,గన్నేరువరం 8వ వార్డు సభ్యులు మచ్చ సాయికృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు గూడూరి జగన్, మునిగంటి లింగయ్య, జాలి శ్రీనివాస్ రెడ్డి, ఎష్ట రాజు కుమార్, బూత్ అధ్యక్షులు బోయిని వేణు, హనుమండ్ల రాజిరెడ్డి, రామిడి కృష్ణమూర్తి, దానవేణి ప్రశాంత్,దొగ్గలి జగన్,నాయకులు పుల్లెల జగన్, కొలుపుల వేణు,కుర్ర హరీష్, రంగనవేణి సంతోష్, నల్ల జైపాల్ రెడ్డి, టేకు అనిల్, కూన ప్రశాంత్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులుబండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నుస్తులాపూర్ లోకేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ సంజయ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేవైఎం మహాత్మా నగర్ నాయకులు దుర్శటి అజయ్ , ప్రేమ్ చంద్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ మృత్యుంజయ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు



సుగుర్తి జగదీశ్వర్ చారి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షులుగడ్డం అరుణ్, జిల్లా నాయకులు కొయ్యడ శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,బుర్ర శ్రీనివాస్ గౌడ్, బూట్ల శ్రీనివాస్, జాడి రాజు ,పుట్ట ఓం కార్,బండి స్వామి, దర్శెట్ రమేశ్,గాండ్ల రాము,వేల్పుల ఓదెలు, ధోనపాటి ప్రదీప్ రెడ్డి, కామెర వెంకటేష్, పిస్కా కృష్ణ, బీజేపీ నాయకులు, కార్యకర్త..పాల్గొన్నారుకొత్తపల్లి రూరల్:లిలి కొత్తపల్లి రూరల్ అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు విశేషంగా జరిగాయి. కేక్ కటింగ్, స్వీట్ల పంపిణీతో పాటు, రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు కడార్ల రతన్ , మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.కరీంనగర్ నగరం (7వ డివిజన్): కరీంనగర్ నగరపాలక సంస్థ ఏడో డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేసి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ వేడుకల్లో బిజెపి నాయకులు తోట సతీష్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**

**వేములవాడ పట్టణశాఖ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కేంద్రమంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా వేములవాడ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా భీమేశ్వర ఆలయంలో అభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి ప్రీతిపాధ్యమైన జోడీ కోడెమొక్కు సమర్పించుకొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ హిందూ జన సంరక్షకుడు సనాతన ధర్మ పరిరక్షకుడు సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ రాష్ట్ర ప్రజలకు పార్లమెంట్ పరిధి ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని కోరుకున్నారు కౌన్సిలర్స్ కుమ్మరి శంకర్ కండ్లేపు ముత్యం వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు రేగుల శ్రీకాంత్ మామిండ్ల లక్ష్మీరాజ్యం కటకం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం తదితరులు మాట్లాడుతూ రాజేశ్వర భీమేశ్వర స్వామివారిని సంజయ్ అన్న ఆరోగ్యంగా ఉంటూ రాష్ట్రంలో పార్టీ అధికారంలకు తెచ్చేలా వారికి బలాన్ని ఇచేలా దీవించాలని కోరుతున్నామని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కేవలం వేములవాడ లోనే కాకుండా భారతదేశం మరియు రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఎదుగుదలకు ఎంతగానో కృషి చేస్తున్న బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా భీమేశ్వర స్వామిని వారికి వారి కుటుంబానికి ఆరోగ్య సిరిసంపదలు మరెన్నో సేవలు చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరుకున్నామని అన్నారు కావాలని వారిపై నిందలు వేసే ఇతర పార్టీల వారికి దేవుడే బుద్ధి చెప్తాడు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర



నాయకులు రేగుల రాజ్ కుమార్ జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ మహిళ మోర్చ రాధిక డాక్టర్ వెంకన్న పట్టణ కమిటీ నాయకులు అన్నం నరసయ్య బిల్ల కృష్ణ రేడికింది అశోక్ చిక్కుడు మల్లేశం నామాల శేఖర్ సగ్గు రాహుల్ కిరణ్ హరీష్ అభిషేక్ జగన్నాథం శ్రీనివాస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన దళిత సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం రోజున రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర శివరాజ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరము రాష్ట్ర నాయకులను ఎర్ర శివ రాజును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డిలో చురుకుగా పనిచేస్తున్నటువంటి సబ్బాని స్వామిని కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించారు. అందులో భాగంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సబ్బాని స్వామి మాట్లాడుతూ సంఘ సేవలకు నేను అందుబాటులో ఉంటానని సంఘం కు సహాయ సహకారాలు అందిస్తామంటూ ఆయన పేర్కొన్నారు. ప్రతి విషయము నా దృష్టికి వచ్చినచో నేను నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంతోష్, రమేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

## బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్–పవిత్ర దంపతుల రెండు నెలల చిన్నారి పాప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆ దంపతులను, వారి కుటుంబ సభ్యులను లిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట గ్రామ సర్పంచ్ గీతాంజలి సంతోష్, ఉప సర్పంచ్ వంశీ, గ్రామశాఖ అధ్యక్షులు మల్లేశం, మాజీ సర్పంచ్ భూమయ్య, బుట్టి దేవయ్య, కుమ్మరి మనోజ్, కుమ్మరి నవీన్, మండల నాయకులుమండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్ నాగరాజు ఉప సర్పంచ్ నవీన్ సీనియర్ నాయకులు గోపు పరశురాము, కెంద గంగాధర్, రాజు, జగన్, ప్రవీణ్, శివతేజ, అన్వేష్, తదితరులు ఉన్నారు.



# దళితవాడల సందర్శనలో వ్యవసాయ కార్మిక సంఘం.. 12 కేజీల బియ్యం, కొత్త పెన్షన్లు మంజూరు చయాలని డిమాండ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితవాడల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దళిత కుటుంబాలను కలుసుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ, గ్రామంలోని వ్యవసాయ కూలీలు, పేద కుటుంబాలు, అర్హులైన పలువురికి ఇప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ అమలులోకి రాకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రస్తుతం అందిస్తున్న వ్యక్తికి 6 కేజీల బియ్యం కుటుంబాల అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని తెలిపారు. ప్రతి వ్యక్తికి నెలకు 12 కేజీల బియ్యం పంపిణీ చేయడంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను కూడా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం తరపున డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో విలాసాగర్ గ్రామానికి చెందిన సుంకపాక రాములు, సుంకపాక అంజయ్య, సుంకపాక దేవయ్య, సుంకపాక అశోక్, పొత్తూరు యాదగిరి, బొడ్డు దేవయ్య, దోమకొండ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్తులకు భక్తులకు అన్నదానం

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1918 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్తులకు భక్తులకు అన్నదానకార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కుమారుని పుట్టినరోజు సందర్భంగా శీలం మలేశం మమత కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా రాపెల్లి శ్రీధర్ లావణ్య దంపతులు అలాగే కీసరి యశ్వంత్ ఆకోజు రాజారాం జ్ఞాపకార్థం వీరి కుమారుడు కోడలు ఆకోజు వెంకటేశ్వర్లు సుజాత దంపతులు మరియు కుటుంబ సభ్యులు శాశ్వతదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ చల్ల సత్తయ్య సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ రాపెల్లి శ్రీధర్ కీసరి యశ్వంత్ వంగల శ్రీనివాస్ తమ్మల భీమన్న మరియు గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బధిర ఉద్యోగులు సేవాభావంలో, ప్రతిభ

## టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ ఎన్జీవోల సంఘం (౧చీ+ూం) అనుబంధంగా ఏర్పాటైన మాట వినికిడి లోపం (బధిర) ఉద్యోగుల రాష్ట్ర సంఘం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 10వ వార్షికోత్సవ (వసంతోత్సవ) వేడుకలు కరీంనగర్ జిల్లా టీఎన్జీవో కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు అనిల్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బధిర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, బధిర ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు రమణారావు, టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 33 జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్షులు, కార్యదర్శులను, వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన బధిర ఉద్యోగులను రాష్ట్ర కార్యవర్గం ఘనంగా సన్మానించింది. సందర్భంగా ముఖ్య అతిథి దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "బధిర ఉద్యోగులకు వినికిడిలో మాత్రమే లోపం ఉంటుంది గానీ, వారి ఆలోచనలో, ఆత్మవిశ్వాసంలో, సేవాభావంలో, క్రమశిక్షణలో, నిజాయితీలో, ప్రతిభలో ఎలాంటి లోపం ఉండదు" అని అన్నారు. హెల్మెట్ తయారీ నుంచి సామాజిక సేవ వరకు, డ్రైవింగ్ లైసెన్సుల సాధన నుంచి సాంకేతిక నైపుణ్యాల వరకు అనేక రంగాల్లో బధిర ఉద్యోగులు తమ ప్రతిభను చాటుతున్నారని కొనియాడారు. సమాజం వారిని జాలితో కాక, గౌరవంతో చూడాలని, వారి ప్రతిభకు తగిన గుర్తింపు లభించేలా ప్రతి శాఖ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వారి చిరునవ్వుల్లో ఆత్మవిశ్వాసం, వారి పనితీరులో అంకితభావం, వారి జీవితంలో పోరాటస్ఫూర్తి ప్రతి ఉద్యోగికి ఆదర్శమని పేర్కొన్నారు. బధిర ఉద్యోగులు ఎదుర్కొంటున్న సంక్షేమ, పదోన్నతులు, బదిలీలు, శాఖాపరమైన పరీక్షల మినహాయింపు, సీనియారిటీ ఆధారంగా ప్రమోషన్లు తదితర సమస్యలను రాష్ట్ర టీఎన్జీవోల అధ్యక్షుడు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు సంఘం నిరంతరం పోరాడుతుందని దారం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. గతంలో మాట వినికిడి, శారీరక, దృష్టిలోపం ఉన్న ఉద్యోగులకు కోరుకున్న ప్రాంతాల్లో బదిలీలు కల్పించేలా జీవో జారీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇదే స్ఫూర్తితో బధిర ఉద్యోగుల న్యాయమైన ప్రతి డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బధిర ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు రమణారావు, టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ, బధిర ఉద్యోగులకు టీఎన్జీవోల సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు శక్తి, సంతోష్, బాబు జాన్ చల్ల రాములు, క్రాంతి ప్రసాద్, తిరుపతయ్య, సోహియా, ప్రణతితో పాటు రాజా వీర్ రెడ్డి, కీర్తి, చైతన్య, రోహిత్ రెడ్డి, సురేష్, మహేష్, ఆంజనేయులు, దేవయ్య, లక్ష్మయ్య, చిన్నయ్య, ధనరాజ్ తదితర రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, బధిర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "ఆరోగ్య సమస్యల అవగాహనపై నర్సింగ్ విద్యార్థుల క్షేత్ర పర్యటన "

## హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలను గుర్తించడం మరియు ప్రాథమిక ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల , సిరిసిల్ల విద్యార్థులు శనివారం రోజున హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్ ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ లో ఫీల్డ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని కుటుంబాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, పోషకాహార లోపం, వ్యక్తిగత పరిశుభ్రత, తల్లి–శిశు ఆరోగ్యం, వృద్ధుల ఆరోగ్య సమస్యలు, అంటువ్యాధులు మరియు జీవనశైలి సంబంధిత వ్యాధులపై సమాచారం సేకరించారు. అలాగే ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, వ్యక్తిగత పరిశుభ్రత, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నర్సింగ్ విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సర్వే నిర్వహించడం, అవసరమైన వారికి సమీప ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య పరిస్థితులను అంచనా వేసి భవిష్యత్తులో అవసరమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఉపయోగపడే సమాచారాన్ని సేకరించారు. ఈ ఫీల్డ్ క్యాంప్‌లో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ కనుకుంట్ల, అడ్వకేట్ దాసరి తిరుమల, డాక్టర్ అలువాల సుమంత్, వార్డు కౌన్సిలర్ మామిడాల మహేష్, కొండ ప్రకాశ్, వంతడుపుల రాము, గొల్లపల్లి బాలయ్య, వంగరీ అనిల్,కళాశాల అధ్యాపకులు సుశీల, గ్లోరి , సంధ్యారాణి, స్వరూప స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు గ్రామస్థులు పాల్గొని విద్యార్థుల సేవలను అభినందించారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వేములవాడ రూరల్ బీజేపీ నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**








వేములవాడ రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను వేములవాడ రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజా సేవను లక్ష్యంగా చేసుకుని నిరంతరం ప్రజల కోసం కృషి చేసిన బండి సంజయ్ కుమార్ సామాన్య కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి కార్పొరేటర్ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా అంచెలంచెలుగా ఎదిగారని అన్నారు. ఎంత ఉన్నత పదవులు చేపట్టినా ఒదిగి ఉండే స్వభావం ప్రజల పట్ల అంకితభావం సేవా తపన కలిగిన నాయకుడు బండి సంజయ్ కుమార్ నని కొనియాడారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో చిరకాలం ప్రజాసేవ కొనసాగించాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని ఆకాంక్షించారు జన్మదిన వేడుకల సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య పల్లికొండ నారాయణ కార్యదర్శులు మందా రాజేందర్ గుమ్మడి శ్రీనివాస్ చిందం కుమార్ హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు లింగంపల్లి సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ ఫాజుల్నగర్ ఉపసర్పంచ్ పోగుల రాకేష్ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేరిస్తే ప్రాణాలు కాపాడడం సులువవుతుంది...

- ట్రామాకేర్‌పై కరీంనగర్ మెడికవర్ వైద్యుల అవగాహన సదస్సు

నీలగిరి వార్త:

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను సకాలంలో, ముఖ్యంగా 'గోల్డెన్ అవర్' (తొలి గంట) లోపు ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు స్పష్టం చేశారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ట్రామా కేర్ (అత్యవసర వైద్యం) అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే అన్ని రకాల వైద్య విభాగాలు (మల్టీ స్పెషాలిటీ) ఒకే చోట అందుబాటులో ఉన్న ఆసుపత్రికి తరలిస్తే బాధితులకు తక్షణమే సమగ్ర చికిత్స అందించి ప్రాణాలు కాపాడడం సులువవుతుందని పేర్కొన్నారు.క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, అనస్థీషియా డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి.




## పోచారం లో జనగామ ఎమ్మెల్యే ఫ్లెక్సీ బ్యానర్లు పరిషన్ అవుతున్న స్థానిక జనాలు

నీలగిరి వార్త: ఘట్కేసర్ జులై 11 శనివారం

బి ఆర్ఎస్ పార్టీ జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మేడ్చల్ జిల్లా పోచారం లో పలుచోట్ల ఫ్లెక్సీ బ్యానర్లు వెలిశాయి మాజీ మంత్రి మల్లారెడ్డి బీఆర్ఎస్‌కు దూరంగా ఉండడంతో, పోచారం మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యానర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పోచారం యంనంపేట్‌లోని శనివారం శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నీలిమ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు సంస్కృతి టౌన్షిప్ లోని అగపే అనాధాశ్రమంలో కేక్ కట్ చేసి పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు భోజనం సదుపాయం ఏర్పాటు చేశారు...





## దివ్యాంగురాలి ఆవేదనను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

మూడు చక్రాల మోటారు వాహనం మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీలిదేవమ్మ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశం దివ్యాంగుల పింఛన్, సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్, ఎస్పీ ఆరా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవడం ప్రజాపాలనలో ముఖ్యమని కలెక్టర్ జిల్లా యంత్రాంగం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం కలెక్టర్ మానవీయ స్పందనకు స్థానికుల ప్రశంసలు



## బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా.. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ జూలై 11నీలగిరి వార్త:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, మొక్కల నాటడం, ఉచిత వైద్య శిబిరం, వృద్ధాశ్రమం వికలాంగుల ఆశ్రమాల్లో పండ్ల పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బండి సంజయ్ ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## హుజురాబాద్ లో కబడ్డీ జిల్లా టోర్నమెంట్

హుజురాబాద్ టౌన్, జూలై 11నీలగిరి వార్త:

ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లా స్థాయి స్మారక కబడ్డీ టోర్నమెంట్ సొల్లు సారయ్య జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో క్రీ.శే. సమ్మయ్య ( రణధీర్ ) సిఐ, క్రీ.శే.జి మల్లయ్య, క్రీ.శే. జి మూర్తి, క్రీ.శే. జి బాలరాజ్ గారి స్మారక కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించబడుతుంది. ముఖ్యఅతిథిగా హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు గారు కేవలం కబడ్డీ అంటే క్రీడ మాత్రమే కాదు ప్రతి ఒక్క ఆటగాడిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యాన్ని క్రమశిక్షణను అలవర్చుకునే ఆటగా భావించుకోవచ్చు. ఆటల్లో గెలుపు ఓటములు అనేవి సహజం అని అన్నారు. ఈ టోర్నమెంట్లో 48 టీమ్స్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలోవీజూ శ్రీనివాస్ గారు, ఎవీ శోభారాణి గారు, వైస్ చైర్మన్ అంజలి గారు, వార్డు కౌన్సిలర్స్ కోఆప్షన్ మెంబర్స్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా మండల ప్రెసిడెంట్, గ్రాణ్యాజుం కబడ్డీ టోర్నమెంట్ నిర్వాహకులకు క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు





## వియత్నాం ప్రమాద ఘటనపై లోకేశ్ ఆరా భారత ఎంబసీ అధికారులతో చర్చ

అమరావతి,జులై 1నీలగిరి వార్త:

వియత్నాంలో పర్యాటక బోటు బోల్తా పడిన ఘటనలో ఏపీ వాసులు మృతి చెందిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వియత్నాంలోని భారత ఎంబసీ అధికారులతో మాట్లాడారు. భాధితులకు తక్షణ సాయం అందేలా చూడాలని కోరారు. ప్రమాదంలో చిక్కుకున్న తెలుగువారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు దిల్లీలోని ఏపీ భవన్ అధికారులతోనూ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అది ప్రభుత్వం కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. 84 362817930, 84 915523714, 84 334520414, 84 913089165 నంబర్లలో సంప్రదించాలని కోరింది. పడవ ప్రమాద ఘటనలో మొత్తం 15 మంది మృతి చెందగా.. 21 మంది అస్వస్థతకు గురయ్యారు. వియత్నాంలోని హూ క్వాక్ ద్వీపం సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఓ మొబైల్ కంపెనీ భారత్‌కు చెందిన డిస్ట్రిబ్యూటర్ల కుటుంబాలను వియత్నాం పర్యటనకు తీసుకెళ్లింది. మొత్తం 250 మందిని తీసుకెళ్లగా.. అందులో ఏపీకి చెందిన 35 మంది, తెలంగాణకు చెందిన 40 మంది ఉన్నారు.

## చొప్పదండి నియోజక వర్గ యువతకు దిక్సూచి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం:

రామడుగు:నీలగిరి వార్త:

రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన సుమారు వందమందికి పైగా యువకులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు చొప్పదండి నియోజక వర్గ అభివృద్ధి పనులకు నియోజక వర్గంలో యువకుల పట్ల చూపిస్తున్న నిబద్ధత కు చొప్పదండి నియోజక వర్గాన్ని రాష్ట్రం లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని నిరంతరం కృషి చేస్తూ యువత పెద్ద పీట వేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పని తనానికి ఆకర్షితులై చొప్పదండి నియోజక వర్గం లోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన వార్డు సభ్యులు తూర్పుటి అనిల్ ఆధ్వర్యంలో గదరవేణి తిరుపతి పైండ్ల రాజు వారితో 100 మంది కి పైగా యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరగా నేడు గంగాధర ప్రజా కార్యాలయం లో వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువకులు దేశానికి ఆదర్శంగా నిలవాలని చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ సంక్షేమ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుల మాజి ఎంపిపి జవ్వాజి హరీష్ మాజి ఎంపీటీసీ ఎడవెల్లి నరేదర్ రెడ్డి(ఏఎంసీ)వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి: ఆర్జీత్రీ జి.యం

కమాన్ పూర్ నీలగిరి వార్త: జూలై 11.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సింగరేణి సంస్థ రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీ జి.యం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఏరియా పర్యావరణ విభాగాధిపతి పి.రాజారెడ్డి జి.యం కార్యాలయ అధికారులు, ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జి.యం.మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో జరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి మనమందరం కృషి చేయాలని కోరారు.వివిధ సందర్భాలలో మనం నాటుతున్న మొక్కలను సంరక్షించాలని సూచించారు.ముఖ్యంగా ప్రస్తుతం ప్రపంచమంతా ఎదుర్కొంటున్న ప్లాస్టిక్ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు.సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు.అనంతరం జూన్-5, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జి.యం. కార్యాలయ ఉద్యోగులకు పర్యావరణంపై నిర్వహించిన పరీక్ష లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జనపనార సంచులను అందజేశారు. అలాగే ఏరియాలోని వివిధ గనుల, విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, రవికుమార్, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు బి.టి.మురళీ కృష్ణ, ఎస్వోటుజియం యం. రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఉదయ భాస్కర్, విభాగాధిపతులు బి.సుదర్శనం, సి.జె.సురేఖ, రాజేశ్వరి, ఆసిఫ్ యాసిన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన విద్యార్థిని.

కమాన్ పూర్నీలగిరి వార్త:జూలై 11.




యూనివర్సల్ పాఠశాల విద్యార్థినికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందింది.పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం లోని యూనివర్సల్ పాఠశాల కి చెందిన 9 వ తరగతి విద్యార్థిని డి.మహాలక్ష్మి 2026 మార్చి 20న 50 భౌతిక పరిమాణాల యూనిట్లను అత్యంత వేగంగా వ్రాసి ప్రపంచ రికార్డును సాధించింది. 13 సంవత్సరాలు 2 రోజుల వయస్సులో, ఆమె కేవలం 1 నిమిషం 48 సెకన్లలో 50 భౌతిక పరిమాణాల యూనిట్లను వ్రాసి ఈ విశిష్ట ప్రపంచ రికార్డును తన పేరిట నమోదు చేసుకుంది.ఈ ఘనత సాధించిన విద్యార్థినిని పాఠశాల కరెస్పాండెంట్ మహమూద్ ఇస్మాయిల్, ప్రధాన ఉపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.